విలేఖరులు కావలెను

నర్సీపట్నం, కొయ్యూరు,
కేడీపేట, గొలుగొండ,
చింతపల్లి, రావికమతం,
మాకవరపాలెం, తాళ్లపాలెం.

సెల్: 9393949345



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 262 విశాఖపట్నం, 6 ఆగస్టు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur





శ్రీ చండికా దేవి ఆలయం సెక్టార్-4, ఎంవీపీ కాలనీ,
(ఇసుక తోట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెనుక) దర్శించండి


## రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూరాలి



**తాడేపల్లి:** రాష్ట్రంలోని రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయంపై సమీక్షా సమావేశం నిర్వహించారాయన.

రైతులకు ఎరువులు అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత మంత్రిత్వశాఖను, అధికారులను ఆయన ఆదేశించారు. అంతేకాదు ఎక్కడ నుంచి ఎలాంటి సమాచారం వచ్చినా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్బీకేల్లో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ నుంచి ప్రతి రోజూ నిరంతరం సమాచారం తెప్పించుకోవాలన్న సీఎం జగన్.. విత్తనాల సరఫరా, ఎరువుల పంపిణీ, వ్యవసాయ ఉత్పత్తులకు అందుతున్న ధరలు తదితర అంశాలపై పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

ఈ-క్రాప్ వందశాతం పూర్తిచేయాలని, వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకంతో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన భాగస్వామ్యం కానుందని తెలిపారు. రైతులకు గరిష్ట లబ్ధి చేకూర్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం జగన్.. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం పైనా ప్రధానంగా చర్చించారు. డ్రోన్ల వినియోగంపై మాస్టర్ ట్రైనర్లను తయారు చేయాలన్న ఆయన.. డ్రోన్ల నిర్వహణ, మరమ్మతుపై శిక్షణ ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులతో చెప్పారు. అంతేకాదు.. నియోజకవర్గానికి ఒక ఐటీఐ లేదంటే ఒక పాలిటెక్నిక్ కాలేజీలోని విద్యార్థులకు డ్రోన్ల వినియోగం, నిర్వహణ, మరమ్మతులపై సంపూర్ణ శిక్షణ ఇప్పించాలని సూచించారు.

**ఖరీఫ్ సీజన్ పై సీఎంకు అధికారులు వివరాలు అందించారు**

రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదు. ఆగస్టు 3 నాటికి 16.2 శాతం అధిక వర్షపాతం నమోదు. ఈ ఖరీఫ్ సీజన్‌లో 36.82 లక్షల హెక్టార్ల మేర సాగు విస్తీర్ణం ఉంటుందని అంచనా కాగా, ఇప్పటికే 18.8 లక్షల హెక్టార్లలో పంటలసాగు.

ఈ సందర్భంగా రైతులకు అందుతున్న విత్తనాల నాణ్యతపై ఎప్పటికప్పుడు పరీక్షలు జరిపించాలని సీఎం జగన్, అధికారుల్ని ఆదేశించారు.

సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని తెలిపిన అధికారులు. ఆర్బీకేల ద్వారా వీటిని పంపిణీచేస్తున్నామన్న అధికారులు.

**నూటికి నూరు శాతం ఈ- క్రాప్**

ఈ- క్రాప్ వందశాతం పూర్తిచేయాలి. సెప్టెంబరు మొదటివారంలోగా ఈ-క్రాపింగ్ పూర్తిచేయాలి. ఆర్బీకేల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్, రెవిన్యూ అసిస్టెంట్‌లు ఈ ప్రక్రియను పూర్తిచేసేలా చూడాలి. రోజువారీగా ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలి. ఈ-క్రాపింగ్ చేసిన తర్వాత భౌతిక రశీదు, డిజిటల్ రశీదు ఇవ్వాలని సీఎం జగన్ తెలిపారు. ఈ-క్రాపింగ్ చేసినప్పుడు జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నామని, వెబ్ ల్యాండ్‌తో కూడా అనుసంధానం చేస్తున్నామని అధికారులు వివరించారు. వెబ్ ల్యాండ్‌లో ఎక్కడైనా పొరపాట్లు ఉంటే.. వాటిని వెంటనే సరిదిద్దుకుంటూ పోవాలని సీఎం జగన్ సూచించారు. వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకంతో భాగస్వామ్యం కానున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన. రైతులకు గరిష్ట లబ్ధి చేకూర్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆర్బీకేల్లో ప్రతి కియోస్క్ పనిచేసేలా చూడాలన్న సీఎం జగన్.. వాటికి సవ్యంగా ఇంటర్నెట్ కనెక్షన్ ఉందా? లేదా? అన్నదానిపై నిరంతరం పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశించారు.

(మిగతా 2లో)

## ఏయూను సందర్శించిన నావికాదళ అధికారులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని షిప్‌బిల్డింగ్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రీర్‌ఆడ్మిరల్ విజయ్ శేఖర్‌తో కూడిన అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ జియాలజీ, ఫైన్ ఆర్ట్స్, ఇంజనీరింగ్ విభాగాలలో సంయుక్తంగా పనిచేసే దిశగా చర్చించారు. త్వరలో దీనికి సంబంధించిన అవగాహన ఒప్పందం చేసు కోవాలని నిర్ణయించారు. అదే విధంగా షిప్ బిల్డింగ్ సెంటర్‌లో పనిచేస్తూ డాక్టరేట్ కలిగిన వారికి రీసెర్చ్ గైడ్‌గా అవకాశం కల్పించాలని కోరారు. దీనికి ఏయూ వీసీ ప్రసాద రెడ్డి సానుకూలంగా స్పందిం చారు. త్వరలో ఏయూ అధికారుల బృందాన్ని ఎస్‌బిసిని సందర్శించాలని ఆహ్వానించారు.విద్యార్థులకు స్వల్పకా లిక శిక్షణ కార్యక్రమాలకు తాము అవ కాశం కల్పిస్తామన్నారు. విభిన్న అంశా లలో తమకు ఏయూ సహకారం అవసరమన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణకు పనిచేసే త్రివిధ దళాలకు సంపూర్ణ సహకారం, తోడ్పాటును అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామన్నారు. ప్రతీ విద్యార్థిని ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిర్ణయం తీసుకు న్నారన్నారు. విద్యార్థులకు నిర్ణీత

(మిగతా 2లో)

## వ్యవసాయ పరిశోధనకు బడ్జెట్ ఎందుకు పెంచలేదు?

**న్యూఢిల్లీ:** వ్యవసాయం పరిశోధనకు బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయింపులను ఎందుకు పెంచడం లేదని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజ్యసభలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా వ్యవ సాయ మంత్రిని అనుబంధ ప్రశ్న వేస్తూ 2021-22లో సవరించిన బడ్జెట్ అంచ నాల ప్రకారం వ్యవసాయ పరిశోధనకు 8,514 కోట్ల కేటాయింపులు జరిగాయి. 2022-23 బడ్జెట్‌లో సైతం అంతే మొత్తం కేటాయించారు. వ్యవసాయ పరిశోధనకు ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల వలన సంభవిస్తున్న అకాల వర్షాల వంటి సమస్యలతో ఏటా పంటలు నష్టపోతూ రైతాంగం కష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడే వంగడాలను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయ పరిశోధనపై భారీగా ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందో వివరించాలని ఆయన ప్రశ్నించారు.

దీనికి వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి జవాబిస్తూ వ్యవసాయ పరిశోధనను ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను విస్మరించబోదని చెప్పారు. పరిశోధనకు మరిన్ని నిధులు కావాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి (ఐసీఏఆర్) కోరితే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. దేశంలో వ్యవసాయోత్పత్తుల పెరుగుదలతోపాటు

(మిగతా 2లో)

## "ఫ్రైడే - డ్రైడే" పై నిర్లక్ష్యం వద్దు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "ఫ్రైడే డ్రైడే" నిర్వహణపై నిర్లక్ష్యం వహించ వద్దని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ స్పష్టం చేశారు. 5వ జోన్, 51వ వార్డు పరిధిలో మాధవధార, కళింగ నగర్ తదితర ప్రాంతాలలో శుక్రవారం ఉదయం "ఫ్రైడే డ్రైడే" పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి వార్డులో విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా సమీప ఇంటి ఆవరణలో నీళ్ల కుండీలను పరిశీలించారు. కొన్ని ఇళ్లల్లో ఉన్న నీళ్ల కుండీలలో దోమల "లార్వా"ను గుర్తించి ఆయన అసహనం వ్యక్తం చేశారు. మరికొన్ని ప్రాంతాలలో డేబ్రిస్ ను గుర్తించిన కమిషనర్ త్వరితగతిన తొలగించాలని ప్రణాళికా విభాగపు అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని అందులో భాగంగా ప్రతి ఒక్కరు వారానికి ఒక్క రోజు "డ్రైడే" పాటించాలనే లక్ష్యంతో విస్తృతంగా పై కార్యక్రమంను చేపట్టామని తెలిపారు. సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లను సమన్వయ పరుస్తూ వార్డుల వారీగా ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టామని అన్నారు. అదే విధంగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో రానున్న రెండు, మూడు నెలలలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు జివిఎంసి అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ ప్రొఫైల్ అపార్ట్మెంట్లో 18సంవత్సరాలు యువకుడికి డెంగ్యూ సోకిందని, అతను 5 రోజుల క్రితం జైపూర్ నుండి వచ్చారని, డెంగ్యూ, మలేరియా యాంటీ ర్యాపిడ్ యాక్షన్ టీం ఒక కిలోమీటర్ వరకు ఎఎల్ఓ సర్వే చేసిందని ఎక్కడా బ్రీడింగ్ గుర్తింపబడలేదని అయినా ఇండోర్ స్ప్రేయింగ్ చేయించామని తెలిపారు.

దోమల వ్యాప్తిని అరికట్టేందుకు జివిఎంసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఫ్రైడే డ్రైడే" ఈ కార్యక్రమంలో వాలంటీర్ భాగస్వాములు కావాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ సూచించారు. తమ పరిధిలో ఉన్న ప్రజలకు కార్యదర్శులు, సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తామని ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలతోపాటుగా వ్యాపారస్తులు వద్ద నుండి

(మిగతా 2లో)

## స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని జడ్పీ సీఈవో విజయ్ కుమార్ పేర్కొన్నారు. 75 సంవత్సరాల ఆజాదికా అమృత్ మహోత్సవ్ , హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 1 నుండి 15 వరకు కార్యక్రమాల ను నిర్వహించుకుంటున్నాయన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో విద్యార్థులుచే దేశభక్తి పై సాంస్కృతిక కార్యక్రమాలు, మోనో యాక్షన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది దేశ నాయకుల త్యాగ ఫలితాలను అందరమూ అనుభవిస్తున్నట్లు చెప్పారు. దేశ భక్తిని అందరమూ చాటి చెప్పాలన్నారు. సాటి మనిషికి సహాయం అందించాలని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆగస్టు 1 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగ నిర్వహించుచున్నట్లు పేర్కొన్నారు.

సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వి. మణిరాం మాట్లాడుతూ దేశభక్తి ని అందరము చాటాలన్నారు. 1 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనాడు స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామంటే ఆనాడు దేశ నాయకులు చేసిన పోరాటాలు, త్యాగ ఫలితాలేనన్నారు.

ఈ కార్యక్రమంలో కప్పరాడ హైస్కూల్ నుండి ఎందరో మహానుభావలు నృత్య ప్రదర్శన, ఏక పాత్రాభినయం నృత్య ప్రదర్శన చేశారు. రామ్ నాథ్ హైస్కూల్ నుండి జయహో జయజనని

(మిగతా 2లో)

## భారత నూతన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్



**న్యూఢిల్లీ :** కాబోయే భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ పేరును ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తిని జస్టిస్ ఎన్.వి.రమణ సిఫార్సు చేశారు. ఈనెల 27వ తేదీతో జస్టిస్ ఎన్.వి.రమణ పదవీకాలం ముగియనుండగా అక్కడి నుండి 74 రోజుల పాటు జస్టిస్ యుయు లలిత్ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తారు. జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ 1957వ సంవత్సరం నవంబరు 9వ తేదీన జన్మించారు. వీరు ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యవహరిస్తున్నారు. భారత సర్వోన్నత న్యాయస్థానం 49వ ప్రధాన న్యాయమూర్తిగా ఈనెల 27వ తేదీ నుండి నవంబరు 8వ తేదీ వరకు వారు ఈ పదవిని నిర్వహిస్తారు.

## ఎలక్ట్రిక్ వాహన రంగానిదే భవిష్యత్



**అమరావతి:** భవిష్యత్ లో ఎలక్ట్రిక్ వాహనరంగానిదే హవా ఉంటుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు పలు కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ హిత పెట్టుబడులకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఏపీలో ఎలక్ట్రిక్ వాహనరంగ వ్యవస్థ ఏర్పాటుకు కావలసిన మౌలిక వసతులను సమకూరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో శుక్రవారం వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో జరిగిన వర్చువల్ సదస్సులో మంత్రి అమర్ నాథ్ మాట్లాడుతూ మంచి ఎక్కడున్నా తీసుకుంటామన్నారు. 2050 కల్లా ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయంగా పెట్టుబడికి అనువైన రాష్ట్రంగా మారనుందన్నారు. గ్రీన్ ఎనర్జీతో పాటు ఎలక్ట్రానిక్ వాహనరంగాన్ని ఏపీ ప్రోత్సహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రవాణా అనుసంధానం, పుష్కలంగా సహజ వనరులు, నైపుణ్యం కలిగిన యువతీయువకులు, అపారంగా మౌలిక వసతులు ఏపీలో ఉన్నాయని మంత్రి సదస్సులో ఎలక్ట్రిక్ వాహన రంగ కంపెనీలకు చెందిన సీఈవోలకు వివరించారు. ఏపీలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఈవీరంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని మంత్రి అమర్ నాథ్ ఆహ్వానం పలికారు.

గ్రీన్ ఎనర్జీ లభ్యత, ఇంజనీరింగ్, పరిశోధన, అభివృద్ధి, ఎలక్ట్రిక్ వాహన రంగంలో పర్యావరణ వ్యవస్థ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ తయారీ హబ్ గా తీర్చిదిద్దడం, బ్యాటరీ మార్పిడీకి సంబంధించిన కీలక అంశాలను పాలసీలో పొందుపరచడంపై కొన్ని ఈవీ కంపెనీలు చర్చలో భాగంగా సూచనలిచ్చాయి. ఈ సదస్సులో సీ4వీ, ఓలా ఎలక్ట్రిక్, అవేజ్, గోగొరో, అవేరా, బౌన్స్, కాసెస్, టాటా పవర్, రిలయన్స్ న్యూ, షెల్ ఇండియా, ఎప్సిలన్ కార్బన్, కియా ఇండియా, హ్యుందయ్ మోటార్స్, ఈవీ నవ్, హోప్ ఎలక్ట్రిక్, ఫాక్స్ కన్ , జేబీఎం తదితర కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షల లక్ష్యాన్ని ప్రశంసించిన నీతి ఆయోగ్ సలహాదారు సుదేందు సిన్హా**

అనుకున్నది ఏదైనా వెంటనే చేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ ముందుంటుందని నీతి ఆయోగ్ సలహాదారు సుదేందు సిన్హా ప్రశంసించారు. ఒక ఆలోచన వస్తే వెంటనే ఆచరణలో పెట్టడంలో గానీ, ఒక

(మిగతా 2లో)

## హైకోర్టు తరలింపు ప్రతిపాదన లేదు




ఏపీలో అమరావతి స్థానంలో మూడు రాజధానుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చిన వైసీపీ సర్కార్.. అందులో భాగంగా హైకోర్టును కర్నూలుకు తరలించాలని నిర్ణయించింది. అయితే ఆలోపు హైకోర్టు రాజధాని అమరావతిలోనే ఉండాలని ఇచ్చిన తీర్పుతో దీనికి బ్రేక్ పడింది. అదే సమయంలో కేంద్రం వద్ద గతంలో వైసీపీ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన కూడా మురిగిపోయింది. చివరికి తాజా పరిస్థితిపై టీడీపీ అడిగిన ప్రశ్నకు పార్లమెంటులో ఇవాళ మరోసారి కేంద్రం ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.

ఏపీ హైకోర్టు తరలింపు వ్యవహారం మరోసారి తెరపైకి వస్తోంది. ఇప్పటికే అమరావతి రాజధాని విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుతో మూడు రాజధానుల విషయంలో వైసీపీ సర్కార్ ముందుకెళ్లలేని పరిస్థితి ఉంది. దీంతో

(మిగతా 2లో)


WANTED
ADVERTISEMENT FRANCHISEES
VISAKHA SAMACHARAM
Telugu Daily
(www.visakhasamacharam.com)
(Published since 1990 & having properties worth Ten Crore Rupees) established at Visakhapatnam, Andhra Pradesh along with its Group wish to Award Franchise to Eminent, Talented, Hard working Persons at all the Important TOWNS & CITIES ALL OVER INDIA.

ACTIVITIES
* Advertisements * Real Estate
* Solar Connections * Event Managements * Matrimony
* Ayurvedic Medicines
* Special Traditional Sweets
* Cultural Events

Investment : Rs/- 2,00,000/-

Attractive Revenue Assured

Interested Persons only can apply with biodata, present business activities, experience to 8247526179 by whatsapp

(మొదటి పేజీ తరువాయిలు)

## రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూరాలి

వైయస్సార్ యంత్రసేవ కింద రైతులకు మరిన్ని పరికరాలు ఇవ్వాలన్న సీఎం జగన్.. దీనికోసం అన్నిరకాలుగా సిద్ధంకావాల?ని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీయస్ నాగిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు (వ్యవసాయశాఖ) అంబటి కృష్ణారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి సాయి ప్రసాద్, ఆర్థికశాఖ కార్యదర్శి ఎస్ గుల్జార్, వ్యవసాయశాఖ కమిషనర్ సి హరికిరణ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏయూను సందర్శించిన నావికాదళ అధికారులు

కాలానికి ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. స్టార్టప్, ఇంక్యుబేషన్

సెంటర్ సేవలను సైతం వినియోగించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్, జియాలజీ, జియో ఇంజనీరింగ్, ఫైన్ ఆర్ట్స్ విభాగాలతో కలసి పనిచేసే విధంగా త్వరలోఎంఓయూ చేసుకుందామని వీసీ తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, షిప్ బిల్డింగ్ సెంటర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధనకు బడ్జెట్ ఎందుకు పెంచలేదు?

అవసరాలు కూడా పెరుగుతున్నాయి. ఉత్పాదక పెంచడానికి వ్యవసాయ పరిశోధన కేంద్రాలు ఆవిష్కరిస్తున్న నవీన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఆచరణలోకి తీసుకువస్తున్నారు. గత కొన్నేళ్ళలో వ్యవసాయ పరిశోధన ద్వారా 1957 కొత్త వంగడాలు, వాతావరణ మార్పులను తట్టుకోగల 286 కొత్త వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆవిష్కరించారని మంత్రి వెల్లడించారు.

## "ఫ్రైడే - డ్రైడే" పై నిర్లక్ష్యం వద్దు

అనూహ్య స్పందన లభిస్తుందని సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ప్లాస్టిక్ రహిత నగరంగా విశాఖ ముందు వరుసలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి అయిదవ జోనల్ కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, ఏఎంఓహెచ్ డాక్టర్ ఏ. రాజేష్, ఈ.ఈ శ్రీనివాస్, జివిఎంసి సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకోవాలి

గీతం, గాయంగె హంసబ్ మిల్కె గీతాలను ఆలపించారు. జివిఎంసి మదురానగర్ హైస్కూల్ నుండి సర్వమత సమానత్వం స్కిట్, ఓ కొండ కోనల్లో ప్రదర్శించారు. శ్రీ సాయి కళానికేతన్ రాగిని కూచిపూడి నాట్యమండలి నుండి కూచిపూడి నృత్యం, జగతి సిగలో జాబిలమ్మ (ఐ లవ్ ఇండియా) నృత్యం, శివాజీపాలెం హైస్కూల్ నుండి ప్లాస్టిక్ నిషేధం పై గీతం, పింగళి వెంకయ్య దేశ భక్తి గేయం, కన్నడ గేయం ఆలాపన, జివిఎంసి హైస్కూల్ నుండి ఎగరాలి మన స్వాతంత్ర్య జెండా గీతం, జివిఎంసి హైస్కూల్ కె కాలనీ నుండి సంఘటన ఒక యజ్ఞం ప్రదరనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ పిఓ శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు, హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తరలింపు ప్రతిపాదన లేదు

గతంలో కేంద్రానికి హైకోర్టు తరలింపుపై ఇచ్చిన ప్రతిపాదనపైనా ఈ మధ్య సీఎం జగన్ ఢిల్లీ పెద్దల వద్ద నోరుమెదపడం లేదు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో టీడీపీ ఎంపీలు మరోసారి ఏపీ హైకోర్టు కర్నూలుకు తరలింపుపై కేంద్రాన్ని క్లారిటీ కోరారు. దీంతో కేంద్రం ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.

## ఎలక్ట్రిక్ వాహన రంగానిదే భవిష్యత్

బృందాన్ని ఏర్పాటు చేసుకుని ప్రణాళికతో లక్ష్యాన్ని చేరడంలో గానీ ఏపీ తీరు ఆదర్శమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని మెచ్చుకున్నారు. ఎలక్ట్రిక్ వాహన రంగంలో ఆంధ్రప్రదేశ్ దారి చూపే స్థాయికి చేరుతుందన్నారు.

కాలుష్య మరణాలు తగ్గించగలిగితే 5శాతం వృద్ధిరేటు సాధించినట్లే : ఏపీఈడీబీ సీఈవో, ఏపీఐఐసీ వీసీ %డ%ఎండీ సుబ్రహ్మణ్యం జవ్వాది

గ్రీన్ ఎనర్జీతో కాలుష్యం తగ్గించుకున్నప్పుడే పర్యావరణ హిత పరిశ్రమల స్థాపన సాధ్యమని ఏపీఈడీబీ సీఈవో, ఏపీఐఐసీ వీసీ %డ%ఎండీ సుబ్రహ్మణ్యం జవ్వాది వెల్లడించారు. దేశవ్యాప్తంగా 15 ముఖ్య పట్టణాల్లో 11 పట్టణాలు ఇప్పటికే కాలుష్యంతో నిండిపోయాయన్నారు. గతేడాది ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు విపరీతంగా పెరగడం శుభ పరిణామమని సీఈవో స్పష్టం చేశారు. క్రితం సంవత్సరం 26వేల వాహనాల కొనుగోలు కాస్త 77వేల వాహనాల కొనుగోలు స్థాయికి చేరడం ఈవీ ప్రాముఖ్యతకు నిదర్శనమన్నారు. అయితే, ప్రతి ఏడాది మన దేశంలో పర్యావరణ కాలుష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య 20 లక్షలు ఉండడం పట్ల అప్రమత్తమవ్వాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించి 2 మిలియన్ల మరణాలు తగ్గించగలిగితే 5శాతం వృద్ధిరేటు సాధించినట్లేనని సుబ్రమణ్యం జవ్వాది పేర్కొన్నారు. వాణిజ్యం, ప్రజా రవాణా రంగాలు కలిపి 10 లక్షల విద్యుత్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంతో ముందుకువెళుతుందని పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన గుమ్మళ్ళ వెల్లడించారు. అనుబంధ రంగాలన్నింటినీ ఈవీ పర్యావరణ వ్యవస్థను ఏపీలో తీర్చిదిద్దడానికి ప్రణాళికతో ముందుకెళతామన్నారు.

2030 నాటికి రాష్ట్ర ఇంధన వినియోగంలో గ్రీన్ ఎనర్జీ వాటా 45శాతం లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నట్లు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. గ్రీన్, పునరుత్పాదక శక్తి వైపు మళ్ళేందుకు గల అన్ని మార్గాలను అన్వేషిస్తూ సర్వ ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. 2023 కల్లా ఆంధ్రప్రదేశ్ 10.8 గిగా వాట్ల సామర్థ్యం లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం డీజిల్ తో నడుస్తున్న ప్రజా రవాణా వ్యవస్థను 50శాతం విద్యుత్ వాహనాలుగా మలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టీ క్రిష్ణబాబు వెల్లడించారు. మొత్తం ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న 7000 బస్సులలో 1000 బస్సులని విద్యుత్ వాహనాలుగా మార్చే దిశగా ముందుకువెళుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు 100 ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, రవాణా శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.టి క్రిష్ణబాబు, నీతి ఆయోగ్ సలహాదారు (మౌలిక వసతుల అనుసంధానం, రవాణా, ఎలక్ట్రిక్ మొబిలిటి) జె.సిన్హా, ఏపీఈడీబీ సీఈవో, ఏపీఐఐసీ వీసీ&ఎండీ సుబ్రమణ్యం జవ్వాది, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన గుమ్మాల, వరల్డ్ ఎకనమిక్ ఫోరం, మూవింగ్ ఇండియా ప్రతినిధుల బృందం, ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ కంపెనీల సీఈవోలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో టిడ్కో గృహప్రవేశాల పండుగలు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో టిడ్కో గృహ ప్రవేశాల పండగలు జరుపుతున్నట్లు ఏ.పి.టిడ్కో ఛైర్మెన్. జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. శుక్రవారం పాలకొల్లు,భీమవరంలలో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మిస్తున్న వై.ఎస్.ఆర్.జగనన్న నగర్ జి౦3 గృహ సముదాయాల ప్రారంభోత్సవమునకు విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు ఆదిమూలపు సురేష్ గారు, దాడిశెట్టి రాజా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మాత్యులు కారుమూరి నాగేశ్వర రావు పౌరసరఫాలశాఖా మాత్యులు , కొట్టు సత్యనారాయణ దేవాదాయ శాఖా మాత్యులు మరియు మోషేను రాజు చైర్మన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ గ్రంధి శ్రీనివాస్ ,శాసన సభ్యులు తో కలిసి టిడ్కో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నమ్మన్నారు. కార్యక్రమంలో పాలకొల్లు పట్టణంలో నిర్మాణములో ఉన్నటువంటి 6144 గృహాలలో నేడు 1856 మందికి భీమవరం పట్టణంలో నిర్మాణములో ఉన్నటువంటి 8352 గృహాలలో 1984 మంది మొత్తంగా 3840 టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు వారికి సంబంధించిన ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను తాళాలను మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ దాడిశెట్టి రాజా , కారుమూరి నాగేశ్వరరావు శాసన సభ్యులు,.గ్రంధి శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఛైర్మెన్ వారందరి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేసమన్నారు.ఈ కార్యక్రమములో భాగముగా లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నాయకత్వములో పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమం అనేది అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినదని తెలియజేస్తూ టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులకు సంబందించి రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తము ప్రభుత్వమే భరించే విధముగా నిర్ణయం తీసుకోవడం అనేది పేదల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్నటువంటి అభిమానంనకు నిదర్శనమని తెలియజేయడం జరిగింది, జనవరి 2023 నాటికి రాష్ట్రం మొత్తంమీద సుమారుగా 2 .62లక్షల గృహాలను లబ్ధిదారులకు అందించే విధంగా కార్యాచరణను రూపొందిస్తున్నామని తెలియజేసమన్నారు. మంత్రివర్యులు, శాసన సభ్యులు, టిడ్కో ఛైర్మెన్ జిల్లా పరిషత్ ఛైర్మెన్ గర్లలందరూ మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి భారత దేశములో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధముగా ఒక్క రూపాయి కే హౌసింగ్ పథకము లో పేదలకు మేలు జరిగే విధముగా అనేక సంక్షేమ పథకాలలో విప్లాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అటువంటి మన ముఖ్యమంత్రి గారే రాబోయే మూడు దశాబ్దల పాటు ఉండాలని ఆవిధముగా ప్రజలందరూ ఆశీర్వదించాలని కార్యక్రమము నకు విచ్చేసినటువంటి లబ్ధిదారులను కోరడం జరిగింది అంతే కాకుండా టిడ్కో గృహాల వద్ద బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలునాటే కార్యక్రమమ ును పురపాలక శాఖా మంత్రి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణ రెడ్డి సూపరెంటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ స్వామి నాయుడు సంభందిత పట్టణ పురపాలక సంఘ కమీషనర్స్,టిడ్కో డైరెక్టర్లు నాగేశ్వరమ్మ .పి. రాఘవరావు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జగన్నాధరావు తెలిపారు. శుక్రవారం పాలకొండ నగర పంచాయతీ ఇందిరానగర్ కాలనీలో పర్యటించి జ్వరాలు తీవ్రత, పరిసరాల పరిశుభ్రత పరిశీలించి, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించడం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జగన్నాధరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇల్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇళ్ల మద్యన పశువులను మేపకూడదన్నారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్తగా దోమలు నివారణ చేసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కాలువలలో చెత్త వేయకుండా, తడి,పొడి చెత్త వేరుచేసి మునిసిపల్ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని కోరారు. ఇంటిలో వాడని పాత్రలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్ లలో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. డెంగ్యూ వైరస్ను వ్యాపింపజేసే దోమలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుడతాయని తెలిపారు. ఈ రకమైన దోమలు చికున్గున్యా వైరస్లను కూడా వ్యాప్తి చేస్తాయని, ఈ వ్యాధులను నివారించడానికి ఉత్తమ మార్గం దోమల కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడమే నని తెలిపారు. దోమలు కుట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు .మీ ఇంటి లోపల మరియు వెలుపల దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా జ్వర లక్షణాలు కనిపిస్తే వైద్య సిబ్బందిని సంప్రదించాలని, వెంటనే దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని తెలిపారు. అనంతరం స్థానిక మలేరియా ఆసుపత్రిని తనిఖీ చేసారు.

# పార్వతీపురంలో డెంగ్యూ విజృంభణ



డెంగ్యూతో మరణించిన రేణుక

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** డెంగ్యూ వ్యాధితో రేణుక అనే మహిళ మృతి చెందగా ఆమె తండ్రి పార్వతీపురం ప్రయివేట్ ఆసుపత్రిలో ఇప్పటికీ వైద్యం పొందుతున్నారు. ఇదే కాదు కుమ్మరికుంట గ్రామంలో చిన్న పిల్లలతోసహా ఏడుగురువరకు పార్వతీపురం విజయనగరం ప్రయివేటు ఆస్పత్రుల్లో డెంగ్యూ వ్యాధి లక్షణాలతో చికిత్స పొందుతున్నారు. వైద్య సిబ్బంది కష్టపడుతున్నామని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పినప్పటికీ కూడా సరైన మందులు లేక వైద్యం అందక పారిశుధ్యం సరిగాలేక దోమల విజృంభణతో పార్వతీపురం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి ప్రబలుతోంది. సచివాలయం సిబ్బంది వాలంటీర్లు వివిధ శాఖల అధికారులు, శ్రద్ధ వహించడం లేదు. కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి కుమ్మరగుంట గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్ రాయిపల్లి అనసూయమ్మ కుమార్తె రేణుక రెండ్రోజుల క్రితం డెంగ్యూ వ్యాధి లక్షణాలతో విజయనగరం లో తిరుమల ఆస్పత్రిలో చనిపోయిన విష యాన్ని తెలుసుకొని శుక్రవారం కుమ్మరి గుంట గ్రామానికి పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో అదెగ్రామం నుండి పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కుమ్మరగుంట గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని చూపించారు. ఆమె తండ్రి రాయిపల్లి శ్రీనివాసరావు కూడా డెంగీ వ్యాధి లక్షణాలతో ప్రయివేటు ఆస్పత్రిలో పార్వతీపురంలో చికిత్స పొందుతున్నారు. కుమ్మరికుంట గ్రామానికి చెందిన సంధ్యారాణి, హిమ కిరణ్ అనే వ్యక్తి, రాయిపల్లి గంగమ్మ, రాయిపల్లి సూర్య నారాయణ, నాగళ్ల లోకేష్, నాగళ్ల శిరీషా డెంగ్యూ బారిన పడి భారీగా ఫీజులు చెల్లించుకొని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందినట్లు గ్రామస్థులు తెలిపారు.

# మర్యాదపూర్వకంగా జివిఎంసి కమిషనర్ ను కలసిన రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశను రాష్ట్ర ఎస్.టి. కమిషనర్ చైర్మన్ కుంబా రవిబాబు మర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్ లో కలిసారు. ఈ సందర్భంగా వారిరువురూ నగరంలో జరుగుతున్నా పనులు, ఉద్యోగుల పదోన్నతిలోని రిజర్వేషన్ తదితర అంశాలపై చర్చించారు. నగరంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై స్పందన బాగుందని, అందుకు కమిషనర్ కృషి అభినందనీయమైనదని, భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కమిషనర్ మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ విశాఖ ప్రజలు నిషేధిత ప్లాస్టిక్ విడనాడి గుడ్డ సంచులను ఉపయోగిస్తున్నారని, ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని



### పంచాంగం

శనివారం 6-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : శు. నవమి రా. 02.08
నక్షత్రం : విశాఖ సా. 05.46 వ.
వర్జ్యం : రా. 09.32 ల 11.02 వ.



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

# యూజర్ ఛార్జీలపై విస్తృత చర్చ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ శుక్రవారం సి.డి.ఎం.ఎ. ప్రవీణ్ కుమార్ తో రెగ్యులర్ గా జరిగే వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్థల సర్వే, స్థల గుర్తింపుపై యుపిహెచ్ఎస్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ వారి సూచనలపై హరిత నగరాలు స్మార్ట్ వీధులపై మరియు యూజర్ చార్జీలపై మొదలగు అంశాలపై అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో కమిషనర్ "క్లాప్" పథకంలో భాగంగా రూట్ మ్యాపు ఆధారంగా వ్యర్థాలు తొలగింపు జరుగుతున్నాయని, యూజర్ చార్జీలు వసూళ్లను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని, గ్రీన్ సిటీ ట్రిబ్యూఓనల్ హెచ్చరించిన సూచనలపై ప్రజలకు వివిధ స్వచ్ఛంద సంస్థలకి అవగాహన కల్పించడం జరుగుతుందని, యుపిహెచ్ ల పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా సి.డి.ఎం.ఎ. కి కమిషనర్ వివరించారు. సి.డి.ఎం.ఎ. వారు తెలిపిన సూచనలు, సలహాలు మేరకు అన్ని పనులు సకాలంలో నిర్వర్తించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్బీఐ

ముంబై ఆగష్టు 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )టీ: రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు పెంచేసింది ఆర్బీఐ. ద్రవ్య పరపతి విధాన నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు. బ్యాంకులకు ఆర్బీఐ ఇచ్చే వడ్డీలను రెపో రేటుగా పిలుస్తారు. రెపో రేటు పెంచడం అంటే, ఇక కమర్షియల్ బ్యాంకులు, లేదా వ్యక్తులకు రుణాలు తీసుకోవడం భారంగా మారుతుంది. 50 బేసిస్ పాయింట్లు పెంచడంతో.. రెపో రేటు 5.4 శాతానికి చేరినట్లు శక్తికాంత్‌దాస్ వెల్లడించారు. రెపో రేటును పెంచడం వరుసగా ఇది మూడవసారి. అయితే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.భరత్ గుప్త సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవాం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ తో కలసి నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు పథకం పై హౌసింగ్ అధికారులలో సమావేశం, జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన లబ్ధిదారులందరికి నిర్మాణ కార్యక్రమం శత శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేఔట్ల వద్ద ఇళ్ల నిర్మాణ సమయంలో ఇసుక, సిమెంట్, స్టీల్, తదితర సామాగ్రి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట గోడౌన్లు ఏర్పాటు చేసుకొని సామగ్రిని భద్రపరుచుకోవాలన్నారు. జగనన్నసంపూర్ణ గృహ హక్కు పథకం క్రింద జిల్లాలో మంజూరు అయిన ఇళ్ల పట్టాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన గృహాలు ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం ద్వారా జిల్లా పురోగతిని తెలియజేస్తుందని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ అమలు గురించి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ పి.డి. శ్రీనివాస్, జోనల్ కమినర్లు, డి.ఇ.లు, ఎ.ఇలు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 6-8-2022

## సిరిసంపదల శ్రావణం

వ్రతాలన్నింటి సారాంశం ఒకటే. నిండైన భక్తి, దైవకృప వల్ల మనకు జరిగే మంచి తోటివారికీ ఒనగూరాలనే తలపుతో పేరంటాలు పిలుస్తారు.

స్త్రీలకు నోములూ వ్రతాలంటే మహా ఇష్టం. అనుకున్నవి నెరవేరతాయని, జీవితం పూలబాటలా సాగుతుందని అచంచల విశ్వాసం. ఏడాది పొడుగునా పూజలూ వ్రతాలూ ఉన్నప్పటికీ శ్రావణంలో ఎక్కువ. ఇవి ఆధ్యాత్మిక చింతనను పెంచిపోషించడమే కాదు శారీరక, మానసిక స్థిరత్వాన్నీ ప్రసాదిస్తాయి.

'వర్షం స్థానం విదుం ప్రాజ్ఞం ఇమం లోకం చ భారత' అన్నాడు మహాకవి భారవి. సకాల వర్షాలతో, పండితులతో మనదేశం మహోన్నతంగా ఉందనేది ఆయన నిర్వచనం. ఆ ఐశ్వర్యాలతోపాటు ఆరోగ్య వైభవాలను, శుభ కర్మ ఫలాలను ప్రసాదిస్తుంది శ్రావణం. శ్రావణలక్ష్మిని ఆహ్వానించడానికే అన్నట్లు పుడమిపీఠాన్ని కడిగి శుభ్రం చేస్తుంది వర్షమాత. సస్య సంపదలివ్వమంటూ స్వాగతం పలుకుతుంది మహీతలం. వరాలిచ్చే తల్లి వరలక్ష్మి ఆవిర్భవించిన శ్రావణం గడప గడపకూ పండగే. శ్రావణ సోమవారం, రక్షపౌర్ణమి, నాగుల పంచమి, దామోదర ద్వాదశి, కృష్ణాష్టమి వంటి ఎన్నెన్నో పండగలు. పూజలు, పేరంటాలు, వాయన దానాలతో సాంప్రదాయ కళను మోసుకొస్తుంది.

మూలాల్లోకి వెళ్తే పూర్వ గాథలేవైనా ముల్లోకాలకు సంచరించి, బ్రహ్మ, ఈశ్వరులకు వారివారి మనఃస్థితులను బట్టి శాపమిచ్చి వైకుంఠానికి వెళ్తాడు భృగుమహర్షి. లక్ష్మి కొంగు విడవక క్రీడాసక్తుడై ఉన్న శేషశాయి, భృగు రాకను గమనించి సగౌరవంగా ఆహ్వానించేలోపే విష్ణు వక్షస్థలంపై ఎడమకాలితో తన్ని మరీ తన కోపాన్ని ప్రకటిస్తాడు రుషి. తన తప్పిదాన్ని మన్నించమంటూ వేడుకుంటాడు విష్ణువు. లోకకల్యాణార్థం రుషి శాపాన్ని స్వీకరిస్తాడు హరి. తన నివాస స్థానాన్ని అగౌరవపరచిన చోట క్షణం కూడా నిలవలేనంటూ కదిలి వెళ్లిపోతున్న సిరిని అడ్డగించాడు విష్ణువు. తన కోసం భువికి రమ్మని చెప్పి కదిలింది లక్ష్మి. ఖిన్నుడైన శ్రీనివాసుడు చిన్నబోయాడు. అది చూసిన భృగు మహర్షి ఆలుమగలను వేరుచేశానంటూ పశ్చాత్తాపం చెందాడు. బదరికావనంలో వ్యూహలక్ష్మీ మంత్ర సాధనతో తనను తాను పునీతం చేసుకునేందుకు యత్నించాడు. కరుణాలవాల కమల కరిగిపోయి రుషి ఎదుట సాక్షాత్కరించింది. తప్పు తెలుసుకున్నాననీ, లక్ష్మీనారాయణుల పునస్సంధాన భాగ్యాన్ని తనకు అనుగ్రహించమని, కూతురిగా పుట్టమని ప్రార్థించాడు. అంగీకరించిన లక్ష్మి భృగు దంపతులకు, శ్రావణంలో పౌర్ణమికి ముందు శుక్రవారం నాడు తన దివ్య మంగళ రూపంతో భార్గవిగా అవతరించింది. వేంకటేశుని చేరి వ్యూహలక్ష్మిగా తన స్థానాన్ని చేపట్టింది. అడిగిన వరాలనందించిన వరలక్ష్మిగా నాడు భృగుమహర్షి ఆరాధించిన విధానమే నేటి వరలక్ష్మీ వ్రతం.

సున్నిత మనస్కురాలైన శ్రీమహాలక్ష్మికి, తన విధులను శ్రద్ధగా నిర్వర్తించే వారంటే ప్రీతి ఎక్కువ. అందుకేనేమో తనను ఆరాధించడంతో పాటు సాధ్విగా తన గృహ ధర్మాలను ఆచరిస్తూ ప్రశాంతచిత్తురాలైన చారుమతికి కలలో సాక్షాత్కరించి, వరలక్ష్మీ వ్రతాన్ని తోటివారితో కలిసి ఆచరించమంది.

శ్రావణలక్ష్మికి అభేదాన్ని పాటిస్తూ సర్వమంగళకారిణిగా భరోసానిస్తుంది మంగళగౌరి. గయలో వెలసిన మంగళగౌరిని హరిసోదరి నారాయణిగా కీర్తించటం ఆనవాయితీ. సాక్షాత్తూ ద్రౌపదీదేవి తన సౌభాగ్య రక్షణకై యోచిస్తున్నప్పుడు శ్రీకృష్ణుడు సూచించిన వ్రతమే మంగళగౌరీవ్రతమని పురాణోక్తి. సాధారణంగా కొత్తగా పెళ్లైన ఆడపిల్లలతో అన్యోన్య దాంపత్యం కోసం జరిపించే వ్రతమిది. జ్యోతిశ్శాస్త్ర రీత్యా చెడు గ్రహంగా భావించే కుజగ్రహ వారమైన మంగళ వారాన్ని శ్రావణంలో సర్వ మంగళప్రదమైన దినంగా మార్చిన ఘనత ఈ వ్రతానిదే. పరిపూర్ణ విశ్వాసంతో, తల్లితోపాటు మంగళగౌరీ వ్రతం చేస్తుంది రాజకుమారి. విధివశాత్తూ అల్పాయుష్కుడైన భర్తకు రాబోయే ఆపదనూ, పరిష్కార మార్గాన్నీ గౌరీమాతే సూచిస్తుంది. దాన్ని పాటించిన రాజకుమారి సకల సౌభాగ్యాలనూ అందుకోవటమే కథ.

వ్రతాలన్నింటి సారాంశం ఒకటే. నిండైన భక్తి, దైవకృప వల్ల మనకు జరిగే మంచి తోటివారికీ ఒనగూరాలనే తలపుతో పేరంటాలు పిలుస్తారు. వచ్చిన పేరంటాళ్లలో జగన్మాతను చూసుకుని శుభాశీస్సులు కోరుతారు. నియమిత సంఖ్యలో ముడులు వేసిన తోరాలను కుడిచేతికి ధరించటం ఆయా సంఖ్యల ప్రాముఖ్యం దిశగా ఉద్దీపన కలిగించటమే. నవ గ్రంథులున్న తోరం నవనిధులకు ప్రతీక, దేహంలోని నవరంధ్రాలకు రక్షణాకవచం. జగజ్జననిని షోడశోపచారాలతో పూజించి, షోడశగ్రంథులున్న తోరాన్ని ధరిస్తారు.

శ్రావణ మాసంలో వర్షాల వల్ల శరీరంలో వాత పిత్త కఫాలు దోషం పొందుతాయి. ఈ సమయంలో మన శరీరం చురుగ్గా ఉండాలంటే.. తేలిగ్గా అరిగే, ఆకలిని పెంచే ఆహారం తీసుకోవాలి. అందుకే ఈ మాసపు పూజాతంతులో భాగంగా తగిన నైవేద్యాలను ఏర్పాటుచేశారు పెద్దలు. పై రెండు వ్రతాల్లో ప్రసాదంగా, వాయనాలుగా ఇచ్చిపుచ్చుకునే శనగల మొలకలు తేలిగ్గా అరగటమే కాక, జీవ గడియారాన్ని క్రమబద్ధీకరిస్తాయి. పీచుతోబాటు ఖనిజలవణాలను, విటమిన్లను అందిస్తాయి.

# చింతూరు ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**పాడేరు (చింతూరు), (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు తుర్రం అశోక్ కుమార్ డిమాండ్ చేశారు, శుక్రవారం ఆయన ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు,

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ చింతూరు (ఏరియా ఆసుపత్రి )పేరుకే ఏరియా ఆసుపత్రి ఇక్కడ ఒక డాక్టర్ కూడా ఉండరు.ఇప్పుడు సీజనల్ వ్యాధులు వైరల్ ఫీవర్, ఫీవర్, డెంగ్యూ,టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయి. ఏరియా ఆసుపత్రి లో ఒక మలేరియా రక్త పరీక్ష తప్ప వేరే రక్త పరీక్షలు డెంగ్యూ, టైఫాయిడ్ ఇతర రక్త పరీక్షలు లేవు.ఈ మధ్య కాలం లో చింతూరు మండలం, కుయుగురు గ్రామం లో ఇద్దరు వ్యక్తులు డెంగ్యూ వ్యాధితో మరణించారు.లిఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్లి(ఏరియా



ఆసుపత్రి )ఉండవలసిన సిబ్బంది 1)డ్యూటీ డాక్టర్లు ఇద్దరు ఉండాలి కానీ లేరు. డిప్యూటేషన్ డాక్టర్లు ఉన్నారు.2)గైనాకాలాజిస్ట్ డాక్టర్ ఒకరు ఉండాలి. కానీ లేరు.3)పిడియాట్రిషన్ డాక్టర్ ఒకరు ఉండాలి కానీ లేరు 4)జనరల్ సర్జన్ ఒకరు ఉండాలి. లేరు.5)డెంటిస్ట్ ఒకరు ఉండాలి వారు కూడా లేరు. డిప్యూటీ DM&HO ఉండి కూడా నాలుగు మండలలా ఆసుపత్రి లను గాలికి వదిలేసారు. PHCల ద్వారా దోమ తెరలు పంపిణీ చేయాలి.కొన్ని గ్రామాలకు బ్లీచింగ్ కూడా చల్ల లేదు. అని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు తుర్రం. అశోక్ కుమార్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు .వైద్యాధికారులు ఎందుకు ఉండటం లేదు?లిఏరియా ఆసుపత్రి కి సంబంధించిన వైద్యాధికారులకు నివాస వసతి గృహములు ( క్వాటర్స్ )లేవు. ప్రభుత్వం వైద్యాధికారులకు నివాస వసతులు కల్పిస్తే వైద్యాధిరులు అందుబాటులో ఉంటే మెరుగైన సేవలు అందిస్తారని, గిరిజనులకి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.

# గోరంట్ల మాధవ్‌పై విచారణ జరిపి బర్తరఫ్ చేయాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకు రౌడీల వరకు అందరికీ పునరావాస కేంద్రంగా జగన్ తయారు చేశారని మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. శుక్రవారం స్థానిక రింగ్ రోడ్డులోనున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తమపార్టీలో నేరస్తులు, రేపిస్టులు,దొంగలు,ఖునీ కోరులకు ప్రాధాన్యతనిచ్చి పదవుల కట్టబడుతున్నారని విమర్శించారు. గోరంట్ల మాధవ్ చేసిన గలీజు పనికి పార్లమెంట్ లో రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు మిగతా రాష్ట్రాలు ఎంపీల ముందు తలదించుకోవలసి వస్తోందని, గోరంట్ల పై గతంలో 376,302,506 సెక్షన్ల కింద కేసులు ఉన్నాయని తెలిసి కూడా ఇలాంటి క్రిమినల్ కి ఎంపీ టికెట్ ఇచ్చారంటే జగన్ ని ఏం అనాలని నాగ జగదీష్ ప్రశ్నించారు. వైసిపి రాజకీయ పార్టీ కాదు రాసలీలల పార్టీ అని వైసిపి అంటే యువజన శృంగార కామపిశాచాల పార్టీ అని ప్రజలు అనుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు. బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధులుగా



ఉండి మహిళలతో అసభ్యంగా మాట్లాడిన అవంతి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు,లపై చర్యలు తీసుకోక బాగ్గా వారికి మంత్రి పదవి ఇవ్వడం, మహిళా వాలంటీర్లను లైంగికంగా వేధించిన జోగి రమేష్ ని మందలించకపోగా మంత్రి పదవి ఇచ్చారని చిత్తూరు జిల్లా మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాషా నాడు-నేడు ఫోటో ఎగ్జిబిషన్లో బహిరంగంగా ఒక మహిళా మున్సిపల్ చైర్ పర్సన్ తో అసభ్యంగా ప్రవర్తించారని నందమూరి తారక రామారావు కూతురుని అసెంబ్లీ సాక్షిగా అసభ్యంగా మాట్లాడి యావత్ మహిళా జాతిని అవమానించిన కొడాలి నాని, వల్లభనేని వంశీ లపై కనీసం చర్యలు తీసుకోకపోగా వాళ్ళ బూతులుతో జగన్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. 151 మంది ఎమ్మెల్యేలలో 86 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా వీరిలో 50 మంది పై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయని ఏ డి ఆర్ నివేదిక స్పష్టం చేస్తుందని వైసిపి ఎంపీలు విజయ్ సాయి రెడ్డి తో సహా పలువురిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అన్నారు.

జగన్ రెడ్డి ఇలాంటి క్రిమినల్స్ , రాబందులను ప్రజల మీదకు వదిలి దేశ వ్యాప్తంగా ఏపీ పరువు ప్రతిష్టల మంట కలుపుతున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. ప్రజలు ఏదైనా సమస్యపై వైసిపి నేతల దగ్గరకు వెళ్లాలంటే మహిళలు భయంతో వణుకు పోతున్నారని గోరంట్ల మాధవ్ పై ఏం చర్యలు తీసుకుంటారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజలకు చెప్పాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. మహిళలను లైంగికంగా వేధించిన గోరంట్ల మాధవ్ లాంటి క్రిమినల్స్ కి పార్లమెంట్లో ఉండే అర్హత లేదని తోటి పార్లమెంటు సభ్యులను బెదిరించడం అవమానించడం జరిగిన విషయాలపై లోకసభ స్పీకర్ గోరంట్ల మాధవ్ ని విచారణ చేసి బర్తరఫ్ చేయాలని నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు కోట్ని బాలాజీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు చోడవరం ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు మాడుగుల ఇన్చార్జ్ పీవీ జి కుమార్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో జాబ్ మేళా



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ కంపెనీలో నియామకాల కోసం అవంతి గ్రూఫ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్,ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భీమునిపట్నం శాసనసభ్యులు, అవంతి విద్యా సంస్థలు చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అనేక

సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిందనీ, ఎ.పి లో నిరుద్యోగులు ఉండకూడదనే లక్ష్యం తో ఇలాంటి జాబ్ మేళాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఈ జాబ్ మేళా ద్వారా ఎందరికో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పొందే అవకాశం కలుగుతుందనీ చెప్పారు. ఈరోజు జాబ్ మేళా కు వచ్చినవారు ఎలాంటి బెరుకు, భయం లేకుండా పాల్గోవాలనీ కోరారు. అవంతి విద్యా సంస్థలు చదువుతో పాటు వారు ఉన్నత శిఖరాలు ఎదిగేందుకు తోడ్పడుతుందనీ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 25 కంపెనీలు పాల్గొన్నాయనీ, పదవతరగతి నుంచి పి.జి. వరకు, ఐటిఐ, బిటెక్, ఫార్మసీ చదువుతున్న వారికి ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. నిజంగా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ జాబ్ మేళా లో సుమారు 1000 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

### పండుగ సీజన్ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారుల ప్యాకేజీల ఇంటర్ సిటీ రవాణాను మరింత బలోపేతం చేసుకున్న అమెజాన్ ఇండియా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతీయ రైల్వేతో తన కార్యాచరణ క్రియాశీలతను మరింత బలోపేతం చేసుకున్నట్లు అమెజాన్ ఇండియా నేడు ప్రకటించగా, వినియోగదారుల ప్యాకేజ్ముల తరలింపుకు 325కు పైగా ఇంటర్-సిటీ రవాణా మార్గాలను ప్రారంభించింది. భారతీయ రైల్వేతో 2019 నుంచి కలిసి సేవలు అందిస్తుండగా, అప్పటితో పోల్చితే సేవలు 5 రెట్లు ఎక్కువ వృద్ధి చెందాయి మరియు దేశంలో అంతర్గత ప్రదేశాల్లో 1- రోజు మరియు 2-రోజుల్లో ఉత్పత్తుల పంపిణీ భరోసాను ఇవ్వడంలో కంపెనీ ముందంజలో ఉంది. ఈ విస్తరణతో అమెజాన్ ఇండియా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్లో చిత్తూరు మరియు విజయవాడ తదితర ప్రాంతాలకు భారతీయ రైల్వే సహకారంతో వినియోగదారుల ప్యాకేజ్ములను ఇప్పుడు తరలిస్తోంది.

ఈ విస్తరణ గురించి భారతదేశంలో అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ డైరెక్టర్ వెంకటేశ్ తివారి మాట్లాడుతూ, "అమెజాన్‌లో మేము దేశంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న మా వినియోగదారులకు, వారు ఎక్కడ ఉంటే అక్కడ, వేగంగా మరియు అనుకూలకరమైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చింది. భారతీయ రైల్వేతో కలిసి పని చేయడం మా నిబద్ధతను మరింత విస్తరించగా, మా వినియోగదారులకు చిత్తూరు మరియు విజయవాడ వంటి నగరాలకు 1 లేదా 2 రోజుల్లో వేగవంతమైన డెలివరీ వాగ్దానాన్ని ఇవ్వగలుగుతున్నాము. మేము భారతీయ రైల్వేతో క్రియాశీలకంగా ఉండడాన్ని కొనసాగిస్తాము మరియు వారి దృఢమైన నెట్‌వర్క్ మరియు మౌలికసదుపాయాలతో ఎక్కువ అవకాశాలను సృష్టించుకుంటాము'' అని వివరించారు.

# ఆదివాసీ యువతకు రాజకీయ చైతన్యం రావాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆదివాసీ యువతకు రాజాకీయల పట్ల చైతన్యం రావాలని అరకు పార్లమెంట్ జనసేన ఇంఛార్జి వి గంగులయ్య యువత కు పిలుపునిచ్చారు .మాడుగుల మండలం బోయితేలి పంచాయితీ, పెదగరువు గ్రామ యువతతో జనసేనపార్టీ పాడేరు అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా..వంపురు గంగులయ్య శుక్రవారం గ్రామస్థాయి పర్యటనలో భాగంగా పెదగరువు గ్రామయువతతో మాట్లాడుతూ భవిష్యత్ రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని, భవిష్యత్ తరాలకు కనువిప్పు కలిగించి భరోసానిచ్చే రాజకీయాలు కేవలం యువతతోనే సాధ్యమని, నానాటికి తీవ్రమైన అస్థిరతకు గురౌతున్న ఆదివాసీ సామాజిక,ఆర్థిక,రాజకీయ అధికారాలు విజ్ఞానవంతులైన యువత తమచేతుల్లోకి తీసుకోవాలని, లేదంటే ఈ ప్రపంచంలో చూస్తుండగానే తమ మనుగడ, అస్తిత్వం కోల్పోయిన ఆదివాసీ తెగలు ఎన్నో కాలగర్భంలో కలిసిపోయిందని, ప్రస్తుతం పరిస్థితులు మరియు కుహనా రాజకీయ శక్తులు గిరిజనుల అభివృద్ధి పేరునా జరిపే విధ్వంసమే ఎక్కువ మీరు ప్రతి రోజు చూస్తున్నా,వింటున్న నిజాలే! ప్రతి ఒక గిరిజన యువతి యువకులు చైతన్యవంతమైన రాజకీయాల్లోకి రావాలని మార్పుకోరకు శ్రమించే నాయకులని ఆదరించాలని హితవు పలికారు.

# హుదూద్ ఇళ్ల కేటాయింపుపై సీపీఎం ఆరోపణలు

## లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హుదూద్ ఇల్లు కేటాయింపులో ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్కెఎస్వి కుమార్ హెచ్చరించారు.

2014 హుదూద్ తుఫాన్‌లో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. అందులో భాగంగా 524 అర్హుల జాబితాను తయారు చేసారు. వీరు కాక మరోక 50మంది వరకు బాధితులు వున్నారని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. అందులో భాగంగా హుదూద్ బాధితుల కోసమని ముడసర్లోవ, కొమ్మాది, వాల్తేరు డిపోవద్ద ఇల్లు నిర్మించడం జరిగింది. కాని ఇంతవరకు ఇళ్ళను మంజూరు చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తున్నది. ఆదరబాదరగా 224 మందికి లాటరీ ద్వారా ఎంపిక చేసి మిగిలిన వాళ్ళుకు తరువాత కేటాయిస్తామని హౌసింగ్ అధికారులు చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుంది.

ఇప్పటికే బక్కన్నపాలెంలో (నవోదయ వెనుక) మా మూవీ అసోసియేషన్ వారి సహకారంతో నిర్మించిన ఇళ్ళను అక్కడ భూములు కోల్పోయిన రైతులకు కేటాయిస్తామని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. కానీ ఇంతవరకు లబ్ధిదారులకు అందజేయటం లేదు. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం తమకు అనుకూలంగా వుండే కార్యకర్తలకు హుదూద్ ఇళ్ళను కట్టబెట్టాలని చూస్తుంది. ఇటువంటి తప్పుడు పద్ధతులకు పోకుండా ఏవరైతే నిజమైన లబ్ధిదారులు ఉన్నారో వారందరికీ ఒకేసారి ఇల్లు అందజేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. హుదూద్ ఇళ్ళ కేటాయింపులో జరిగిన అవతకలను సరి చేయాలని కోరుతున్నాము.

### మంత్రి అమర్నాథ్‌చే మరిడిమాంబ పండుగ కరపత్రం ఆవిష్కరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):**పట్టణంలో నున్న కోట్నీ వీధి శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగఈ నెల జరుగు సందర్భంగా అమ్మవారి పండగ కరపత్రాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అప్పి కొండ రవిశంకర్, 84వ వార్డు ఇంచార్జ్,వైసీపీ పట్టణ కార్యదర్శి కోరుకొండ రాఘవ, కోట్ని శ్రీనివాసరావు, కోరుకొండ వాసు, మొ గలపల్లి రవితేజ, పెద్దాడ రవిశంకర్, కారుకూండి కన్నబాబు, పొలిమేర భరణి, బుగ్గ దొర. తదితరులు పాల్గొన్నారు.

### హిందీ పరీక్షలకు ఈ నెల 10వ తేదీ వరకు గడువు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ భారత ప్రచార సభ, చెన్నైవారు నిర్వహించు హిందీ పరిచయ, ప్రాథమిక, మధ్యమ, రాష్ట్ర భాష మరియు ప్రవేశిక పరీక్షలకు పది రూపాయలు అపరాధ రుసుముతో ఈనెల 10వ తేదీ వరకు గడువు పెంచినట్లు స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కె. ఎస్. ఆర్.కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. పై పేర్కొన్న పరీక్షలకు ప్రతి ఆదివారం, సెలవు దినాల్లో ఉచిత శిక్షణా తరగతులు ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సెల్ నెం. 8985647419 సంప్రదించాలన్నారు.

# ఉపవాసం చేస్తే మంకీపాక్స్ లక్షణాలు ?



ప్రపంచ దేశాలను కలవరపెడుతున్న మంకీపాక్స్ వైరస్ భారత్‌లోనూ క్రమంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 9 మంది ఈ వ్యాధి బారినపడగా.. ఒకరు మరణించారు. భారత్‌లోనే కాదు, ఆసియాలోనే.. మంకీపాక్స్ వల్ల జరిగిన తొలి మరణం. దేశంలో మొదటి కేసు కేరళలో నమోదవ్వగా, మొదటి మరణమూ అక్కడే సంభవించింది.

మంకీపాక్స్ అంటే.. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, మంకీపాక్స్ 'మంకీపాక్స్ వైరస్' వల్ల వస్తుంది. మంకీపాక్స్ స్మాల్‌పాక్స్ కుటుంబానికి చెందినదే. ఇది జూనోటిక్ వ్యాధి. జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. మనుషుల నుంచి మనుషులకు సంక్రమించే అవకాశం కూడా ఉంది. మంకీపాక్స్ లక్షణాలు చికెన్‌పాక్స్‌తో పోలిస్తే తక్కువగానే ఉంటాయి. కానీ, చికెన్‌పాక్స్‌కు, మంకీపాక్స్‌కు మధ్య సంబంధం లేదు.

**లక్షణాలు ఏంటి :** జ్వరం, తలనొప్పి, వాపు, నడుంనొప్పి, కండరాల నొప్పి, అలసట వంటివి మంకీపాక్స్ లక్షణాలు. స్మాల్‌పాక్స్ మాదిరిగానే ముఖం, చేతులు, కాళ్లపై దద్దుర్లు, బొబ్బలు ఏర్పడతాయి. ఒక్కోసారి శరీరమంతా వచ్చే అవకాశం కూడా ఉంటుందట. ఈ లక్షణాలు 14-21 రోజుల్లో బయటపడతాయి. మైల్డ్ కేసుల్లో లక్షణాలు కనిపించకపోవచ్చు.

మంకీపాక్స్‌కు కచ్చితంగా ఒక ట్రీట్మెంట్ లేనప్పటికీ, ఈ వ్యాధిని నియంత్రించడానికి వైద్యులు యాంటీవైరల్ మందులను ఇస్తున్నారు. స్మాల్‌పాక్స్ వ్యాక్సిన్ మంకీపాక్స్ చికిత్సలో 85% సమర్థవంతగా పనిచేస్తుంది.

**ఆయుర్వేద వైద్యం..** మంకీపాక్స్ లక్షణాల బట్టి.. దీన్ని మసూరికా వ్యాధి విభాగంలో చేర్చవచ్చని నోయిడాకు చెందిన ఆయుర్వేద వైద్యుడు కపిల్ త్యాగి అన్నారు. ఆయుర్వేదం ప్రకారం, మసూరికా.. ప్రధానంగా పిత్త-రక్త-దుష్ట వ్యాధి. మశూచి, తట్టు ముస్సోరిలో వస్తాయి. మంకీపాక్స్‌ను ఆయుర్వేద విధాలంలో ఎలా తగ్గించాలో డా. కపిల్ త్యాగి వివరించారు.

**ఉపవాసం..** మంకీపాక్స్ లక్షణాల నుంచి ఉపశమనం పొందడానికి.. పేషెంట్స్ ఉపవాసం ఉంటే మంచిదని సూచించారు. మంకీపాక్స్ సోకిన వ్యక్తులు భోజనం చేయకుండా ఉంటే మంచిదని అన్నారు. ఒకవేళ ఉండలేక పోతే కొంతమొత్తంలోనే ఆహారం తీసుకుంటే మంచిదని సూచించారు

**దద్దుర్లకు చికిత్స..** నీంపత్ర క్వాత్, త్రిఫల క్వాత్‌లు మంకీపాక్స వల్ల వచ్చే దద్దుర్లను తగ్గించడానికి ఉపయోగించవచ్చు. వేప ఆకులను నీటిలో ఉడకబెట్టి, ఆ నీటితో స్నానం చేస్తే.. దద్దుర్లు తగ్గుతాయి.

**ఆయుర్వేద వైద్యం..** మంకీపాక్స్ మసూరికా వ్యాధిలోకి వస్తుంది. కాబట్టి దీని చికిత్స పంచకర్మ చికిత్సలో భాగం. ఈ వ్యాధిలో రోగికి త్రివృత్, అర్గవధ, త్రిఫల మొదలైన పిత్త ఉపశమన మందులు దీని చికిత్సలో ఉపయోగిస్తారు.

**రోగనిరోధక శక్తిని పెంచుకోండి..** రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి చ్యవన్‌ప్రాష్ అవలేహ, బ్రహ్మ రసాయనం, కూష్మాండ రసాయనం, గిలోయ్ ఘన్వతి వంటి ఇమ్యునో బూస్టర్ మందులు వాడితే మంచిది.

**ఈ ఆహారం తీసుకోండి :** మంకీపాక్స్ పేషెంట్స్ ఖిచిడీ తింటే మంచిదని డా. కపిల్ త్యాగి సూచించారు. వారి డైట్‌లో ఓట్ మీల్ బ్రౌన్ రైస్, పప్పు, మునగ ఆకు, ద్రాక్ష, దానిమ్మ తీసుకుంటే మంచిదని అన్నారు.

**వీటికి దూరంగా ఉండండి..** జంక్ ఫుడ్, అధిక ఉప్పు, ఫ్రైలు, మసాలా, ఆకు కూరలు తీసుకోకపోవడం మంచిది. ధూమపానం, మద్యపానం, పొగాకు నమలడం మానుకోండి. మంకీపాక్స్‌తో బాధపడుతున్న వ్యక్తి అధిక శ్రమ, కోపం, సూర్యరశ్మికి గురికాకుండా ఉండాలి.

# టర్కిష్ స్టైల్‌లో చేసిన ఈ టీ తాగడం వల్ల బరువు తగ్గుతారు



ఈరోజుల్లో ఆరోగ్యం పేరుతో ఎన్నో రకాల టీలు మన చుట్టూ దొరుకుతున్నాయి. ఇది ఆరోగ్యకరమైనది మరియు రుచికరమైనది అని పేర్కొంది.

ఆరోగ్యంగా ఉండటానికి, మనమందరం యాపిల్స్ తింటాము, కానీ ఆపిల్‌తో చేసిన టీ కూడా ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. యాపిల్స్ లో మినరల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అందుకే దాని టీ ఐరోపాలో చాలా ప్రసిద్ధి చెందింది, ముఖ్యంగా టర్కీలో, దానిని త్రాగే సంప్రదాయం ఉంది. యాపిల్ టీ తాగడం ద్వారా శరీరానికి మెగ్నీషియం, సోడియం మరియు పొటాషియం, అమైనో ఆమ్లాలు మరియు విటమిన్లు బి, సి మరియు ఇ లభిస్తాయి. ఇది కొలెస్ట్రాల్ మరియు హైపర్ టెన్షన్ సమస్యను నివారిస్తుంది.

జీర్ణవ్యవస్థ పుంజుకుంటుంది యాపిల్ టీ మెటబాలిజంను పెంచుతుంది ఎందుకంటే యాపిల్స్‌లో మంచి మొత్తంలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇందులో మాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది.

రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది యాంటీఆక్సిడెంట్లతో పాటు, యాపిల్స్ సహజ చక్కెరను కలిగి ఉంటాయి, ఇది జీవక్రియ సమతుల్యతను మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహిస్తుంది.

బరువు పెరగడం అపుతుంది యాపిల్స్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. దీనితో తయారు చేసిన టీ తాగడం వల్ల క్యాలరీ బ్యాలెన్స్ మెయింటైన్ చేసి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

ఆపిల్ టీ ఎలా తయారు చేయాలి ఒక సాస్పాన్లో 2 లీటర్ల నీటిని మరిగించండి. ఆపిల్‌ను కడిగి 1-అంగుళాల ముక్కలుగా కట్ చేసుకోండి. యాపిల్ పై తొక్క తీయకండి. ఇప్పుడు ఆపిల్లను వేడినీటిలో వేసి 5-7 నిమిషాలు ఉడికించాలి. తర్వాత టీ, లవంగాలు మరియు దాల్చిన చెక్క వేసి 10 నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు మీ టీ సిద్ధంగా ఉంది, దానిని ఒక కప్పులో ఫిల్టర్ చేసి పైన చక్కెర లేదా తేనె కలపండి. మీరు ఈ టీని 3 రోజులు రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం ద్వారా త్రాగవచ్చు. ఇంతమంది ఈ టీ తాగరు తల్లిపాలు తాగే గర్భిణీ స్త్రీలు ఈ టీని తాగకూడదు. మీకు యాపిల్స్‌కు అలెర్జీ ఉంటే టీ తీసుకోవద్దు. మీరు ఎలాంటి మందులు వాడుతున్నా కూడా ఈ టీని తాగకండి.

# ఎంత తిన్నా ఆకలి వేస్తుందా? ఇది తింటే ఇక ఆకలి ఉండదు



ఎక్కువ భోజనం చేసిన తర్వాత కూడా తిన్న నిమిషాల్లోనే మీకు మళ్లీ ఆకలి అనిపిస్తుందా? ఇలాంటి భరించలేని ఆకలి బాధలకు కారణం శరీరంలో పోషకాలు లేకపోవడమే. ఎంత ఫాస్ట్ ఫుడ్ తిన్నా తృప్తి కలగదు. ఒక్క పూట తిన్నా ఒక్కసారే తిన్నట్లే. ఇది కాకుండా, తరచుగా ఆకలి బాధలకు అనేక ఇతర కారణాలు ఉన్నాయి. హార్మోన్ల అసమతుల్యత, ఒత్తిడి, ఆందోళన, అసమాన రక్తపోటు మొదలైనవి కూడా అధిక ఆకలి భావాలను ప్రేరేపిస్తాయి.

ఈ విధంగా, మీరు తరచుగా ఆకలితో ఉన్నప్పుడు ఏదైనా తినడం మీ కడుపుని శాంతపరుస్తుంది. అందుకని, మనం తినే కొన్ని ఆహారాలు సహజంగా ఆకలిని అణిచివేస్తాయి. మీరు తినే కొన్ని ఆహారాలు మీకు తక్కువ ఆకలిని కలిగిస్తే అది మంచి విషయమేనా? ఇప్పుడు, మనం సహజంగా అధిక ఆకలిని తగ్గించడంలో సహాయపడే ఆహారాల జాబితాను చూడబోతున్నాం... మీకు భరించలేనంత ఆకలిగా అనిపించినప్పుడు వీటిని తినండి...

పిస్తాపప్పు నట్స్‌లో లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అందరికీ తెలిసిందే. ఇది బరువు పెరుగుట, బలహీనమైన జీవక్రియ మరియు మెదడు పనితీరుకు సహాయపడే పోషకాల యొక్క అద్భుతమైన మూలం. ముఖ్యంగా పిస్తాలో కడుపులోని ఆమ్లాలను తటస్థీకరించే గుణం ఉంది. ఇది మీ ఆకలిని తక్షణమే తీరుస్తుంది.

అవిసె గింజలను సూపర్ సీడ్స్ అంటారు. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ప్రొటీన్లు ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మంచిది. అదనంగా, మీరు చాలా ఆకలితో ఉన్నప్పుడు అవిసె గింజలను తినవచ్చు. ఇది ఏదైనా తినాలనే మీ కోరికను అరికట్టి, మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది.

వేరుశెనగ వెన్న మీకు ఏదైనా తినాలని అనిపించినప్పుడల్లా ఒక చెంచా వేరుశెనగ వెన్న తినండి. మీ ఆకలిని అరికట్టడానికి ఒక చెంచా వేరుశెనగ వెన్న సరిపోతుంది. పీనట్ బటర్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, కార్బోహైడ్రేట్లు మరియు ప్రొటీన్లు ఉంటాయి.

అవోకాడో అని కూడా పిలువబడే అవకాడోలో అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది కడుపులో యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే, ఇది అనవసరమైన ఆకలి బాధలను నివారించడంలో సహాయపడుతుంది.

గ్రీక్ పెరుగు సాధారణంగా, చాలామంది తమ రోజువారీ ఆహారంలో పెరుగును చేర్చుకుంటారు. ఇది పెరుగు యొక్క మరొక రూపం. సాధారణ పెరుగు కంటే ఇందులో ఎక్కువ ప్రోటీన్ కంటెంట్ ఉంటుంది. ఇది కొన్ని లాభదాయకమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహించే కడుపులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధిని ప్రోత్సహిస్తుంది. గ్రీకు పెరుగు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందువల్ల, దీనిని తీసుకోవడం ద్వారా, ఇది ఆకస్మిక ఆకలి బాధలను తగ్గిస్తుంది.

**పాప్ కార్న్ :** షాక్ అవ్వకండి. ఈ క్రంచీ, కరకరలాడే చిరుతిండి మీ ఆకలి బాధలను చాలా సులభంగా మరియు త్వరగా అరికట్టే శక్తిని కలిగి ఉంది. ఇవి మీ కడుపులో సంచలనాన్ని సృష్టిస్తాయి కాబట్టి, మీరు కడుపు నిండిన అనుభూతిని పొందుతారు. మంచిదే అయినప్పటికీ మితంగానే తీసుకోవాలని గుర్తుంచుకోండి

క్యాప్సికమ్ మీరు అకస్మాత్తుగా ఆకలిగా అనిపించినప్పుడు, మీ ఆహారంలో మసాలా మసాలా దినుసులను జోడించే సమయం ఇది. కొన్ని అధ్యయనాలు ఆకుపచ్చ మరియు ఎరుపు మిరపకాయలను తినడం వల్ల కడుపు ఆమ్లాలను తటస్థీకరించడం ద్వారా మీ జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అందువలన, అవి మీ జీవక్రియ రేటును కూడా పెంచుతాయి.

ఓట్స్ ఇటీవల అత్యంత ప్రజాదరణ పొందిన ఆరోగ్యకరమైన అల్పాహార ఎంపికలలో ఒకటిగా మారింది. సాధా రణ భారతీయ అల్పాహార వస్తువులలో చిరుతిండిని నివారించ డానికి ప్రజలు ఉదయాన్నే వోట్మీల్ తినడానికి ఇష్టపడతారు. ఓట్స్‌లో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి వీటిని తిన్నప్పుడల్లా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి.

# వర్షాకాలంలో జుట్టు రాలకుండా పొడవుగా, ఒత్తుగా పెరగాలంటే ఇలా చేయండి!



వర్షాకాలం మనకు మంచి చల్లదనాన్ని ఇస్తుంది. ఇప్పుడు, రుతుపవనాలు ప్రవేశించినందున మనము వేసవి వేడి నుండి విరామం తీసుకుంటున్నాము. దురదృష్టవశాత్తు, ఈ అందమైన వాతావరణం జుట్టు ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను చూపుతుంది. చాలా మంది ప్రజలు వర్షాకాలంలో అసాధారణంగా భారీ జుట్టు రాలడాన్ని అనుభవిస్తారు. అధిక తేమ మరియు చెమట చాలా మందికి చుండ్రును మరింత తీవ్రతరం చేస్తుంది. జుట్టు రాలిపోయేలా చేస్తుంది, లింప్, బరువైన మరియు నిర్జీవంగా చేస్తుంది. కాబట్టి వర్షాకాలంలో జుట్టుకు మంచి సంరక్షణ అవసరం.

ఇది వారిని ఆరోగ్యంగా మరియు అద్భుతంగా చేస్తుంది. వాతావరణం మార్పుల యొక్క కఠినమైన ప్రభావాల నుండి హానిని నివారించడానికి జుట్టును లోపలి నుండి ఆరోగ్యంగా ఉంచే ఉత్పత్తులను ఉపయోగించడం జుట్టు సంరక్షణకు సంబంధించిన నియమం.

ఆరోగ్యకరమైన జుట్టు ఆరోగ్యకరమైన జుట్టు ఎల్లప్పుడూ అందంగా ఉంటుంది. రెగ్యులర్ క్లెన్సింగ్ మరియు కండిషనింగ్ కాకుండా, సీరమ్‌తో జుట్టును రక్షించుకోవాలి మరియు వర్షాకాలంలో ప్రోటీన్‌ను పెంచడం ద్వారా దానిని బలోపేతం చేయాలి. కాలానుగుణంగా ఉత్పత్తులను మార్చవలసిన అవసరాన్ని కూడా గ్రహించాలి. వేసవిలో లేదా శీతాకాలంలో మీ జుట్టుకు సరిపోయే ఉత్పత్తి రుతుపవనాలకు ఉత్తమ ఎంపిక కాకపోవచ్చు. సాధారణ సంరక్షణ మరియు సరైన పదార్థాల ఆధారిత ఉత్పత్తులతో, మీరు వాతావరణంతో సంబంధం లేకుండా ఆరోగ్యకరమైన జుట్టును నిర్ధారించుకోవచ్చు.

మీ జుట్టును రక్షించుకోండి వర్షపు నీటి నుండి మీ జుట్టును సురక్షితంగా ఉంచండి. వర్షం తరచుగా కాలుష్యం మరియు ధూళి కణాలతో వస్తుంది. కాబట్టి అలాంటి నీటికి గురైనప్పుడు మీ జుట్టు పాడైపోవచ్చు. మీరు వర్షంలో తడిస్తే, మీరు ఇంటికి వచ్చిన తర్వాత మీ జుట్టును కడగాలి.

జుట్టు శుభ్రంగా ఉంచండి వర్షపు నీరు, చెమట, కాలుష్యం మరియు మలినాలు ఎక్కువ కాలం పాటు మీ జుట్టుతో సంబంధం కలిగి ఉంటే మరింత నష్టాన్ని కలిగిస్తాయి. మంచి నాణ్యమైన సహజ పదార్థం ఆధారిత షాంపూతో మీ జుట్టు మరియు స్కాల్ప్ శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ప్రోటీన్ మరియు కెరాటిన్ అధికంగా ఉండే షాంపూని ఎంచుకోండి. ఎందుకంటే ఇది శుభ్రంగా ఉంచడమే కాకుండా నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

జుట్టుకు పోషణ మీరు మీ జుట్టును క్రమం తప్పకుండా పోషించాలి. ముఖ్యంగా వర్షాకాలంలో. మీ జుట్టుకు పోషణకు ఉత్తమ మార్గం వారానికి కనీసం రెండుసార్లు మంచి నూనెను ఉపయోగించడం. మీ జుట్టు ఆకృతి మరియు జుట్టు పోషక అవసరాలను బట్టి, అర్గాన్ ఆయిల్, అమ్లా షిగాకై హెయిర్ టానిక్, భృంగరాజ్ రీగ్రోత్ హెయిర్ ఆయిల్ లేదా రెడ్ ఆనియన్ హెయిర్ ఆయిల్ వంటి మంచి సహజమైన హెయిర్ ఆయిల్‌ను ఎంచుకోండి.

హెయిర్ ఆయిల్ సరైన హెయిర్ ఆయిల్ జుట్టు రాలడాన్ని నాటకీయంగా నివారిస్తుంది. జుట్టుకు నూనె అందించే పోషకాలు అసమానమైనవి, అందుకే హెయిర్ ఆయిల్ సాంప్రదాయకంగా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించబడుతుంది. మెరిసే జుట్టు కోసం, మీరు రాత్రంతా నూనెను వదిలివేయవచ్చు లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి మీ జుట్టును షాంపూతో బాగా కడగాలి.

# ఈ సమస్య ఉన్నవారు పసుపు తినకపోవడమే మంచిది



పసుపుపై మనకున్న నమ్మకమేంటంటే, మన జీవితంలో ప్రతి పనిలో పసుపుని ఎక్కువగా వాడతాం. ఫేస్‌ప్యాక్స్‌లో కూడా వాడతాం. ఇన్ఫెక్షన్స్ రాకుండా పసుపు ఉపయోగపడతాం. శరీరం మొత్తానికి దీనిని రాస్తాం. అయితే పసుపు ఎక్కువగా వాడడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుంది.

అవును నిజమే.. పసుపుని కూడా ఇతర మసాలా పదార్థాల్లా పరిమితంగానే తీసుకోవాలి. మరో మాటలో చెప్పాలంటే అది ఎంత అవసరమో అంత తీసుకుంటేనే మంచిది. ఆహారంలో పసుపుని కాసింత మాత్రమే వేస్తాం. ఓ టీ స్పూన్ పరిమాణంలోనే వేస్తాం. అనేక ఆరోగ్య నివేదికల ప్రకారం, ఓ వ్యక్తి రోజు 500 మిల్లీగ్రాముల పసుపు తినొచ్చు. ఇది 1 -3 గ్రాములుగా ఉంటుంది. దీని కంటే ఎక్కువ తీసుకుంటే ప్రమాదమనే చెప్పాలి. ఇలా తీసుకోవడంపై వారి ఆరోగ్య పరిస్థితి ఆధారపడి ఉంటుంది.

మీరు పసుపుని ఎక్కువగా తీసుకుంటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి. అది కూడా మీరు తీసుకునే పరిమాణాన్ని బట్టి ఉంటాయి. ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపునొప్పి, విరోచనాలు, ఉబ్బరం, తలతిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. అదే విధంగా ఆక్సలేట్స్ పెరగడం వల్ల కిడ్నీల్లో రాళ్ళు ఎక్కువగా వస్తాయి. పసుపుని చర్మానికి పూసినప్పుడు అంతగా దుష్ప్రభావాలు ఉండవు. అందుకే పసుపుని ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. పసుపు చర్మానికి మేలు చేస్తుంది.

**వీరు అస్సలు తీసుకోవద్దు..** పిత్తాశయ సమస్యలు, రక్తస్రావం, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు పసుపుని వీలైనంత తక్కువగా తినడం మంచిది. షుగర్ ఉన్నవారు కూడా పసుపు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులోని కర్క్యుమిన్ రక్తంలో చక్కెర స్థాయిని బాగా తగ్గిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు పసుపు తీసుకోపోవడమే మంచిది. ఎందుకంటే ఇది ఇనుము అబ్జార్బ్‌ని 20 శాతం తగ్గిస్తుంది.

**పసుపుతో లాభాలు..** పసుపులోని కర్క్యుమిన్ కొవ్వు కణాలను పెరగనివ్వకుండా చేస్తుందని అంటారు. బరువు, బాడీ మాస్ ఇండెక్స్‌ని తగ్గించడంపై ఎన్నో అధ్యయనాలు జరిగాయి. కర్క్యుమిన్ 11 బీటా హైడ్రాక్సీ స్టెరాయిడ్ డీహైడ్రోజినెజ్ ఎంజైమ్‌ని అణిచివేయగలదు. ఇది కార్టిసాల్‌ని సక్రియం చేస్తుంది. అడిపోసైట్‌లలో అధిక స్థాయిలు ఊబకాయాన్ని పెంచుతాయి.

ఇది చక్కెర స్థాయిలు నియంత్రిస్తాయి. ఇన్సులిన్ నిరోధకతను నిరోధిస్తుంది. దీని ఫలితంగా శరీరంలో కొవ్వు నిల్వ ఉండదు.

బరువుని బ్యాలెన్స్ చేయడంతో పాటు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడడంలో పసుపు సాయపడుతుంది. గ్యాస్ నుంచి ఉపశమనం ఉంటుంది. శరీరంలోని పురుగులను తొలగిస్తుంది. జీర్ణక్రియని మెరుగు చేస్తుంది. ఆర్థరైటిస్ రోగులకు నొప్పిని కంట్రోల్ చేస్తుంది.

# బరువు తగ్గాలా..? అయితే ఇలా గుమ్మడి కాయ జ్యూస్ తాగితే 5 రోజుల్లో బరువు తగ్గుతారు



ఆధునిక జీవనశైలిలో ప్రధానంగా కన్పిస్తున్న స్థూలకాయం సమస్యతో మీరు సతమతమౌతుంటే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ డైట్‌లో పంప్‌కిన్ లేదా గుమ్మడికాయ జ్యూస్ చేరిస్తే అద్భుతమైన ఫలితాలు కన్పిస్తాయి.

ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా స్థూలకాయం అనేది ప్రస్తుతం సర్వ సాధారణమైన సమస్యగా ఉంది. స్థూలకాయం కారణంగా చాలా రకాల ఆరోగ్య సమస్యలు వెంటాడుతుంటాయి. అందుకే ప్రతి ఒక్కరూ డైట్‌పై ప్రధానంగా దృష్టి సారించాలి. మీరు కూడా ఇదే సమస్యతో బాధపడుతుంటే తక్షణం బరువు తగ్గించుకోవాలంటే గుమ్మడి కాయ జ్యూస్‌ను మీ డైట్‌లో చేరిస్తే మంచి ప్రయోజనముంటుంది. గుమ్మడికాయ జ్యూస్‌లో విటమిన్లు, ఫైబర్, పొటాషియం, కాల్షియం వంటి పోషక పదార్థాలుంటాయి. అంతేకాకుండా..విటమిన్ డి సైతం తగిన మోతాదులో లభిస్తుంది. విటమిన్ డి అనేది మొత్తం శరీరానికి చాలా అవసరం.

**గుమ్మడికాయ జ్యూస్ తయారీ ఎలా**

గుమ్మడికాయ జ్యూస్ తయారు చేసేందుకు ముందుగా గుమ్మడికాయను చిన్న చిన్న ముక్కలు చేసుకోవాలి. తరువాత తొక్క వేరు చేయాలి. ఆ తరువాత ఓవెన్ సహాయంతో బేక్ చేయాలి. బేకింగ్ తరువాత బాగా గ్రైండ్ చేసుకోవాలి. రుచి కోసం ఇందులో యాపిల్ ముక్కలు కలపవచ్చు. రెండింటినీ బాగా మిక్స్ చేస్తే జ్యూస్ రెడీ. రోజూ ఈ జ్యూస్ తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

**బరువు తగ్గించడంలో గుమ్మడి కాయ జ్యూస్ ప్రయోజనాలు**

గుమ్మడికాయ జ్యూస్ తాగడం వల్ల ముందుగా జీర్ణం సరిగ్గా ఉంటుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్య తొలగిస్తుంది. ఎప్పుడైతే మీ జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుందో..బరువు సహజంగానే తగ్గుతుంది. బరువు తగ్గేందుకు ఎప్పుడూ ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండే ఆహార పదార్థాల్ని తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి.

గుమ్మడి కాయ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫలితంగా శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్‌ను నిర్మూలించడంలో సహాయపడతాయి.

## జాతీయ పతాకంతో ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర సెల్ఫీ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జాతీయ పతాకంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర సెల్ఫీ దిగారు. సెల్ఫీ తీసుకున్న ఫోటోను http://www.harghartiranga.com పోర్టల్ లో అప్ లోడ్ చేసి సర్టిఫికేట్ ను పొందారు. ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న శుక్ర వారం ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రవేశం వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ వద్ద ఉప ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ సెల్ఫీ దిగారు. త్రివర్ణ పతాకం ప్రతి ఇంటా ఎగరాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పుష్ప శ్రీ వాణి కుటుంబాన్ని పరామర్శించిన టిడ్కో చైర్మన్ ప్రసన్న



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర గిరిజన శాఖ మాజీమంత్రి పాముల పుష్పశ్రీవాణి తండ్రి నారాయణ మూర్తి అకాల మృతికి రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం పట్టణంలో పాముల పుష్ప శ్రీవాణి తండ్రి నారాయణ మూర్తి గృహానికి వెళ్లి ప్రసన్నకుమార్ శ్రీవాణి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## 11వ తేదీన విజయవాడలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సు



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండని శుక్రవారం పార్వతీపురం మున్సిపల్ ఆఫీస్ ముందు సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు తాడ్డి వినయ్ కొమ్ము గణపతి ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అందులో భాగంగా ఈనెల 11 వ తారీఖున ఉదయం 10 గంటలకు మాకినేని బసవపున్నమ్మ విజ్ఞాన కేంద్రం రాఘవయ్య పార్కు సమీపంలో విజయవాడలో జరుగు రాష్ట్ర సదస్సులో జయప్రదం చేయాలని కోరారు.

## ఫిషింగ్ హార్బర్ లో మృతదేహం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫిషింగ్ హార్బర్ లోని 11వ నెంబర్ జెట్టీలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం. మృతిచెందిన వ్యక్తి కి సుమారు 40-45 వయస్సు ఉంటుందని అంచనా. మూడు రోజుల కిందట మరణించి ఉంటారని పోలీసులు అంచనా. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వన్ టౌన్ పోలీసులు.

## ఆరోగ్య కేంద్రానికి కంప్యూటర్ బహూకరణ



**విజయనగరం:** జిల్లాలోని వైద్య సేవలను మరింత మెరుగు పరిచేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. దీనికి జిల్లా పరిషత్ నుంచి తమవంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. మెరకముడిదాం మండలం గర్భాం పిహెచ్‌సికి కంప్యూటర్, ప్రింటర్ కమ్ స్కానర్, యుపిఎస్‌లను, జిల్లా పరిషత్‌లో శుక్రవారం అందజేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, గర్భాం పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది వీటిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, మెరకముడిదాం మండల నాయకులు తాడ్డి వేణు, కోట్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బలవంతం పురోహిత వ్యవస్థ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మండపంలో పెండ్లి వారి స్వంత పురోహితుని తో పెళ్లిళ్ల కు అవకాశం కల్పించాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం,సిఐటియు డిమాండ్ చేసారు.ఈ సందర్భముగా పాకల సన్యాసిరావు,గొర్లి వెంకటరమణ మాట్లాడుతు ఈ దేవస్థానంలో జరుగుతున్న పూజలు, దర్శనముల వలన భక్తులు సంతృప్తి చెందుతున్నారు. పర్వదినములలో జరుగు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల మెప్పు పొందుతున్నాయి.అభివృద్ధి కోసం కమిటివారు చేస్తున్న కృషి, దాన, ఇతరత్ర కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.దేవస్థానం మండపంలో జరుగు వివాహముల ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని అందులో భాగంగా ఆర్థికంగా అవకాశం లేనివాళ్ళు ఎక్కువశాతం మంది ప్రజలు ఈ కోవెలమండపంలోనే పెళ్లిళ్ళు జరిపించుకుంటున్నారు. కానీ ఈ దేవస్థానం మండపంలో పెళ్లిళ్ళు జరిపించే పురోహితులు కమిటివారు నిర్ణయించే సీరియల్ పంతులుగారే వచ్చి వివాహం జరిపించాలని ఒకనియమము ఉంది.ఆడ పెండ్లివారుకానీ,మగ పెండ్లివారు కానీ వాళ్ళ లిస్వంతఇంటి పంతులుగారిచే పెండ్లిజరిపించుకునే హక్కు ఈ కోవెల మండపంలో లేదు.లిలిఇంటి పురోహితుడు మకరసంక్రాంతి పాత్తర్లు తీసుకోవడానికి వెళతారు, వినాయకచవితి, విజయదశమి,దీపావళి వంటి ముఖ్య పండగల్లో పూజలు చేయిస్తారు. గ్రహణానికి దర్బలు ఇస్తారు. అమావాస్యలకు వెళతారు. ప్రతిపనికి ముహూర్తములు చెబుతారు చిన్నచిన్న పూజలు అన్నీ జరిపిస్తారు.అలాంటివారికి ఎన్నో సంవత్సరముల తర్వాత వాళ్ళఇంట్లో పెళ్లిజరిగితే పంతులు ఆనందపడతారు.ఆ ఇంటివారు కూడా తమ స్వంత పంతులుగారిచేతే వివాహం జరిపించుకోవాలని నమ్మకంతో సెంటిమెంట్ గా ఫీల్ అవుతారు.ఈ దేవాలయంలో పెళ్లిచేసుకున్నవారికి మానసిక క్షోభ తప్పడం లేదు.దీనికి కారణం పలాన పంతులుగారే ఉండాలని నియమం!పైగా పేద, మధ్యతరగతివారే ఈ మండపాల్లో పెళ్లిళ్ళు చేసుకుంటారు. వీరిపై అక్కడ పెండ్లి జరిపించే పంతులు గారుఎక్కువ మొత్తాదులతో కట్నాలు వసూళ్ళు చేస్తున్నారు. ఇచ్చుకోలేని కర్తలకు బ్రహ్మముడి విప్పము, కంకనములు విప్పము అని భయపెడుతున్నారు.అవకాశం లేకపోయిన బాధపడుతు కాళ్ళు, వేళ్ళు పట్టుకొని పంతులుగారికి సంభావనలు ఇస్తున్నారు. కోవెలమండపంలో పెళ్లిజరిపించే పంతులు 365 రోజులు వారిఇంటిదగ్గర మిగతా చిన్నచిన్న పూజలు చేయరు. 365 చిన్నచిన్న పూజలు జరిపించే పురోహిత పంతులుకి మండపంలో వివాహం జరిపించే హక్కులేదు. ఇదేమి ధర్మం!మానవధర్మాలు కాదు,పురోహిత ధర్మాలు కాదు. పురోహితులను, రజకులను, నాయిబ్రాహ్మణులను పలానవారే ఉండాలనే అధికారం, అజమాయిషి, హక్కు ఎవ్వరికిలేదు.ఇది తాత,తండ్రుల దగ్గరనుండి వస్తున్న ఆనవాయితి. కులాచారం, మతాచారం, ఇంటాచారంకి ఆటంకం కలుగుతుంది. వివాహం జరిపించుకునే వారు, ఇంటిపురోహితులు మానషికంగా, ఆర్థికంగా కష్టం, నష్టం వస్తున్నది.కావున దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలలో పట్టణాల్లో, గ్రామాల్లో ఏ పద్దతు కొనసాగుతుందో ఆ పద్ధతిని అనుసరించాలని కోరుతున్నాను.

# సీతానగరంలో ఎమ్మెల్యేచే పింఛన్ల పంపిణీ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో గౌరవంగా జీవించే హక్కును సామాజిక పింఛన్లు ద్వారా అర్హుల అందరికీ కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం మన సీఎం వైయస్ జగన్ ప్రభుత్వం అని నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావుపేర్కొన్నారు.పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం కేంద్రంలో గల ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన వైయస్ఆర్ పింఛను కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండలం పరిధిలో ఈనెలలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 489 కొత్త పింఛన్లను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్హులు అందరికీ న్యాయం జరిగేలా కొత్త పింఛన్లు మంజూరు చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ను మీరంతా దీవించాలి అని మళ్లీ సీఎం గా జగన్ ని గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రదంగా జీవించేందుకు తమ గౌరవాన్ని పెంచే విధంగా అర్హత గల ప్రతీ ఒక్కరికీ ఆర్థిక బతోసాని కల్పిస్తూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మన రాష్ట్రంలో సుమారుగా 63 లక్షల మంది లబ్ధిదారులకు పింఛను అందజేస్తూ ఆదుకోవడం జరుగుతుంది అని అందులో భాగంగా ఒక్క మన సీతానగరం మండలం పరిధిలో సుమారుగా 50 వేళ మంది ప్రజానీకం ఉంటే అందులో 10 వేళ మంది పైచిలుకు ప్రజలకు పింఛన్లు అందచేసిన ఘనత మన సీఎం కే దక్కుతుంది అని తెలిపారు. ఒక్క మన మండంలో కొత్తగా 489 సామాజిక పింఛన్లు మంజూరు కావడం ఈరోజు వాటిని లబ్ధిదారులుకు అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. మీ అందరి గౌరవాన్ని పెంచుతున్న మన అందరి సీఎం వైయస్ జగన్ ని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు అందరూ తప్పక సహకరించాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ బలగ రవనమ్మ, వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బి శ్రీరాములు నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి ఈశ్వరనారాయణ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధి దారులు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గడప గడప పర్యటనలో అలజంగికి అపూర్వ ఆదరణ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** అజ్జాడ గ్రామంలో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి పూలమాలలు వేసి గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు గ్రామంలో గడప గడపకి వెళ్లి ప్రజలను కలుసుకుని, వారు పొందుతున్న సంక్షేమ పథకాల తీరును పరిశీలిస్తూ, అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వం సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటూ ప్రతీ గడపలో ప్రజల వద్దనుంచి దీవెనలు స్వీకరిస్తున్నారు.బలిజిపేట రూరల్: మండలం పరిధిలో గత వారం రోజులు పైబడి వరుసగా 4 సచివాలయం పరిధిలో గల అజ్జాడ సచివాలయం పరిధిలో శుక్రవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంను ప్రారంభం చేయడం జరిగినది. కార్యక్రమానికి తమ గ్రామం విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్ అక్కేన జగన్, ఎంపీటీసీ సభ్యులు అక్కేన గణేష్, మాజీ సర్పంచ్ అక్కేన యళ్ళంనాయుడు, వైస్ సర్పంచ్ రణదేవ్ లక్ష్మణరావు, పిఏసిఎస్ చైర్మన్ ఆలుబిల్లి వెంకటరమణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు అంతా కలిసి ఎంతో అభిమానంతో ఎమ్మెల్యే కి ఏదురొచ్చి మరీ పూలమాలలతో ఎమ్మెల్యేని సత్కరించి ఘనంగా గ్రామంలోకి స్వాగతం పలికి చాకలి వీది వద్ద నుంచి గడప గడపకు కార్యక్రమం ప్రారంబించారు.ఎమ్మెల్యే అలజంగి జోగారావు గడప గడపకు వెళ్లి మన సీఎం వైయస్ జగన్ నాయకత్వంలో 3 ఏళ్ల పరిపాలన కాలంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని తెలియచేయడంతో పాటు ప్రతీ గడపలో ఆయా కుటుంబ సభ్యులు పొందుతున్న పథకాల వివరాలతో సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంతకం చేసిన కరపత్రాన్ని స్వయానా ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు అందచేసి కుటుంబంలో ఇంకా ఎవరైనా అర్హత కలిగి సంక్షేమ పథకాలను పొందలేక పోతున్నారు.అన్న విషయం తెలుసుకుని అర్హత ఉంటే తప్పక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ మన సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ని మీరంతా మనస్ఫూర్తిగా మరొకసారి దీవించాలి అని మళ్లీ సీఎం గా గెలిపించు కోవాలని కోరడం జరిగినది.అలానే ప్రతీ గడప వద్దనా ప్రజలకు అందుతున్న పథకాలపై ఆరాతీస్తూ, అవి సవ్యంగా అందుతున్నవీ లేనిదీ, అలానే ఏమైనా సమస్యలు ఉంటే అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సహితం చర్యలు తీసుకోవడంతో పాటుగా తన పరిధిలో ఉన్న సమస్యలకు అక్కడికి అక్కడే ప్రజల గడప వద్దనే పరిష్కారం చేసి చూపి ప్రజల మన్ననలు చూర గొంటున్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, సర్పంచ్లు కురిటి మోహనరావు, కురిటి వెంకటరమణ, నగిరి పాపారావు, గోళ్ళు సత్యన్నారాయణ, మండల అధికారులు ఎంపిడిఓ భాను మూర్తి, ఏపిఓ కేశవరావు, హౌసింగ్ ఇన్స్పెక్టర్, వివిధ శాఖల అధికారులు, వైసీపీ సీనియర్ నాయకులు గుడివాడ జగన్, గుల్ల లక్ష్మణరావు, పి ఈశ్వరరావు, ఆలుబిల్లి శ్రీను, చింతాడ కిషోర్, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బేడబుడగ జంగాల నూతన కార్యవర్గం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** బేడబుడగ జంగం హక్కుల పోరాట సమితి కాకినాడ జిల్లా, నూతన అధ్యక్షులుగా మోటూరి సింహాచలంని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు చేతుల మీదుగా అంగీకారపత్రం అందజేశారు. జిల్లా సెక్రటరీగా ముగ్గు నరసింహమూర్తి, ఉపాధ్యక్షులుగా మోటూరి సుబ్బారావు, ట్రెజరర్‌గా పంచాది వెంకటపతిరాజు, కార్యవర్గ సభ్యులుగా మాకిరెడ్డి సత్యనారాయణ, నామాల ప్రసాద్, పంచాది కృష్ణ బద్రాక్షి రమణ, మోతు శివ, మోతు రాంబాబు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారి ప్రతినిధి మోటూరి రాము, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిండుకొండ శంకర్, పంచాది వెంకటేష్ మోతు పెద్దిరాజు , గుంటూరు జిల్లా వర్కింగ్ అధ్యక్షులు విభూత శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలో కొత్తగా విభజింపబడిన 26 జిల్లాలలో బేడ (బుడ్గ) జంగం హక్కుల పోరాట సమితి నూతన అధ్యక్షుల నియమాకాలు జరుగుతూ ఉన్నాయి . దీనిలో భాగంగా కాకినాడ జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది . ఈ ప్రభుత్వం మాట ఇచ్చి మాట తప్పుతున్న ఈ ప్రభుత్వానికి మాట నిలబెట్టుకొనే వరకు ఉద్యమాలు ఆపకుండా త్వరలో 26 జిల్లాల్లో జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు రిలే నిరాహారదీక్షలు , ఆమరణ దీక్షలు చేపట్టడం జరుగుతుంది . దీనిని ప్రతిపక్ష పార్టీలు మద్దతు , ప్రజా సంఘాల మద్దతు తీసుకొని ప్రభుత్వానికి గుర్తుకు వచ్చే విధంగా ఉద్యమాలు కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు అన్నారు.

## ఉపాధి హామీ ద్వారా గండిపూడ్చారు- వర్షాలకు మళ్లీ కొట్టుకుపోయింది

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** వెంగళరాయ సాగరం కాలువ గండిని పూడ్చుటకు నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టబడునని బొబ్బిలి సెక్షన్-1, సహాయ కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్. సోమేశ్వరరావు తెలిపారు. గులాబ్ తుఫాన్ కారణంగా వెంగళరాయ సాగరం లచ్చయ్యపేట నుండి వెంకటాపురం వెళ్ళు 18యల్ చానల్ అంటిపేట వద్ద గండిపడినదని, ఉపాధి హామీ పథకం ద్వారా గండిపూడ్చుట జరిగినదని కానీ ఈ మధ్య కురిసిన వర్షాలకు గండి కొట్టివేసిందని తెలిపారు. ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేసి నిధులు కోరుట జరిగినదని, నిధులు మంజూరైన వెంటనే గండి పూడ్చివేయు పనులు చేపట్టబడునని ఆయన తెలిపారు.

# ఈ నెల 8,9 తేదీల్లో అరకు,పాడేరు లో యువ మోర్చా భారీ బైక్ ర్యాలీ విజయవంతం చెయ్యండి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 8,9 తేదీల్లో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ అరకు ,పాడేరు నియోజకవర్గంలో ప్రవేశించి 2 అసెంబ్లీలో ఆయా మండలాల్లో రోడ్డు షో ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యువతి యువకులు కు ఉపాధి అవకాశాలు లేకుండా ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తానని అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన పై భారతీయ జనతా యువ మోర్చా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని బీజేపీ యువ సంఘర్షణ యాత్ర మీడియా ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు, శుక్రవారం పాడేరు లో పత్రిక ప్రకటనలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువ సంఘర్షణ యాత్రకు సిద్ధమైన యువమోర్చ్ బీజేవైఎం కార్యకర్తలు అరకు, పాడేరు యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని 8తేదీ 9 తేదీల్లో రెండు అసెంబ్లీలో ఈ యువ సంఘర్షణ యాత్ర లో బీజేపీ యువ నాయకులు పాల్గొనాలని ఈ యాత్రను విజయవంతం చేయాలని, యువ సంఘర్షణ యాత్ర 4తేదీ న శ్రీకాకుళం ప్రారంభం ఐ ఉత్తరాంధ్ర 35 నియోజకవర్గలు కవర్ చేస్తూ ముగింపు విశాఖపట్నం లో ఈ యాత్ర ముగుస్తుందని అన్నారు



# శంకరాచార్యుల వారి మాహిష్మతీ పయనం

**మాహిష్మతీ పురము:** మాహిష్మతీపురంలోని మండనమిశ్రుని కలవాలని ఆయత్త పడుచున్నారు శంకరా చార్యులు. అది చాలా దూరంలో ఉంది. ఎక్కడికి వెళ్ళాలన్నా కాలినడకే తప్ప వేరు సాధనాలు లేనిపరిస్థితి. ఈనాడు యంత్రాలతో జరుగుతున్నవి అనాడు యోగశక్తులతో జరిగేవి. వ్యవధి చాలా తక్కువ గా ఉండడంతో యోగ బలంతో శంకరుడు శిష్యపరి వారంతో సహా గగనమార్గాన మాహిష్మ తీపురం సమీపించారు. దగ్గరలో నున్న ఒక చక్కని ఉద్యానవనంలో ఒక చెట్టు నీడన విశ్రాంతి తీసికొన్నారు.

మాహిష్మతీపురం ఆ నాటి మహానగరాలలో ఒకటిగా పేరెన్నిక గన్నది. తారలకెగబ్రాకు సౌధరాజములు, బహు సుందరమైన దివ్య భవనాలు వారికి దర్శన మిచ్చాయి. బిందెలు చంకన పెట్టుకొని వచ్చే పరిచారికలు కనబడగా మండనమిశ్రుని నివాస గృహం జాడఅడిగారు శిష్యులు. ద్వారం దగ్గర

పంజరాలు, అందులో రామచిలుకలు, గోరు వంకలు ఉంటాయి. అవి ఈవిధంగా చర్చిస్తుంటాయి:

"స్వతః ప్రమాణం, పరతః ప్రమాణం, ఫలప్రదం కర్మ, ఫల ప్రదోషః జగధ్రువం స్యా జ్జగ దధ్రువం స్యాత్"

అని గీర్వాణభాషలో బదులు పలికారా భామలు! చిలుకలు, గోరువంకలు, పరిచారిక లు సంస్కృతంలోనే మాటలాడడం చూచిన వారంతా ఆశ్చర్య పడ్డారు ఆ మండన మిశ్రుడు ఇంక ఎంత మహా పండితుడో కదా అని. శిష్యులకు ఆ చిలుక పలుకులకు అర్థం తెలియక తికమకపడి గురువు గారిని అడిగారు. అపుడు శంకరులు "చిలుకలు మన మాడిన మాటలే విన్నంత మాత్రాన తిరిగి చెప్పుతాయి. వాటికి ఆ నేరుపు ఉండడం సృష్టివిచిత్రం. దేశంలోని పండితులకు అన్నీ సందేహాలే. మండనమిశ్రుని వద్దకు వచ్చి అడుగు తుంటారు. శాస్త్ర ఆధారాలతో వారి సందేహనివృత్తి చేస్తాడు మండనమిశ్ర పండితుడు. ఆ ప్రశ్నలూ జవాబులూ వినిన చిలుకలు వాటినే మననం చేసుకొంటూ ఉంటాయి. మనకు చెప్పిన మాటలకు అర్థం ఇది.

మీమాంసకులు స్వత: ప్రమాణము అందురు. జ్ఞానులు అపౌరుషే యాలు అంటారు. మిగిలిన వాళ్ళు పరత ప్రమాణములంటారు. అంటేపౌరుషేయాలని. తరువాతి దానికిది మూలం: ఎవడు చేసికొన్న కర్మననుస రించి దాని ఫలాన్ని వాడే పొందుతాడు. సత్కర్మ అయితే సత్ఫలితాన్నీ, దుష్కర్మ అయితే చెడ్డ ఫలితాన్ని పొందుచున్నాడు. దుఃఖ ప్రారబ్ధమయినా, సుఖ ప్రారబ్ధమయినా అనుభవించి తీరాలని శాస్త్రాలు ఎలుగెత్తి చాటుతున్నాయి. ఇందులో పరాత్పరునికి సంబంధంలేదు. అతడు కర్మనూ ఇవ్వడు ఫలితాన్నీ ఇవ్వడు. కేవలం సాక్షీభూతుడు.

ఇంక మూడవ భాగం : జగత్తు నిత్యం కాదని వేదాంతులంటారు. త్రాడును చూచి పాము అనుకొంటారు. అది పాము కాదని తేలే వరకు అది పాము లాగే కనిపిస్తుంది. త్రాడు పాము కాదని తెలిసిన తర్వాత త్రాడు త్రాడుగనే ఉంటుంది. అలాగే జగత్తును తెలిసికొన్న తర్వాత జగత్తు అనిత్యమే అవుతుంది. ఇది ఇట్లుండగా విజ్ఞులు జగత్తును 'మిథ్య' అన్నారు. చూపులకు నిజంలా గోచరిస్తుంది. అట్టిది నిజం కానిది ఎట్లు? ఈ జగత్తు ఒకప్పుడు నాశం కావలసిందే. అందుకే దీనిని 'మిథ్య అన్నారు." అని వివరంగా బోధించారు.

పరిచారికలు చెప్పిన గుఱుతులు ఆధారంగా తెలిసికొన్నారు వారు మండనమిశ్రుని ఇల్లు. అది మహారాజ గృహంలాఉంది. శంకర బృందాన్ని చూచిన చిలుకలు కిలకిలా రావాలు చేశాయి.

**మండనమిశ్రుని ఇంట ప్రవేశము:** సింహద్వారం గట్టిగా బిగించబడి ఉంది. అన్ని ద్వారాలు మూసివేయబడి ఉన్నాయి. ఇక మార్గాంతరం లేక శిష్యుల్ని అరుగు మీద కూర్చోబెట్టి శంకరుడు ఒక్కసారిగా గగనాని కెగిరి మండువా లోనుండి ఇంట్లోనికి ప్రవేశించాడు. శంకరుని సమదృష్టి పుట్టుకతో వచ్చినదే. ఇది నా ఇల్లు అది వారిది అన్న భేదం ఆయనకు ఎప్పుడూ లేదు. ఆ రోజు మండనమిశ్రుని తండ్రి తద్దినం. ఏ లోపమూ రాకూడదని గృహద్వారాలు అన్నీ మూసివైచాడు. భోక్తలు మరెవరో కాదు. విష్ణు సన్నిభుడైన వ్యాస మహర్షి. ఆయన శిష్యుడు జైమిని మహర్షి!

మంత్రపూతంగా వారిద్దరినీ ఉచితాసనాలపై కూర్చుండ బెట్టి కాళ్ళు కడుగుతున్నాడు మండనమిశ్రుడు.

ఆ సమయంలో శంకరా చార్యస్వామి ఆ ముగ్గురి ఎదుట ప్రత్యక్ష మయ్యాడు. కర్మ భ్రష్టులన్నా యతులన్నా మండనుడు మండి పడతాడు. వాళ్ళను చూస్తేనే సచేల స్నానం చేయాలన్న మతమా యనది. తలుపులన్నీ బిగించి ఉన్నా ఎలా చొరబడ్డాడీతడు? అని కోపంతో పరవళ్ళు త్రొక్కుచున్నాడు. ఆ నాడు బౌద్ధ భిక్షువుల ప్రాబల్యం మూలాన వేదమతస్థులలో సన్న్యసించే వారు తక్కువ. అందుచేత సన్న్యాసులకు ఆదరణ లేదు. తద్దినం పెట్టే టప్పుడు మౌనంగా ఉండాలన్న నియమాన్ని కూడా త్రోసిపుచ్చి మండనమిశ్రుడు అతి క్రుద్ధుడై చింత నిప్పుల లాంటి కళ్ళతో శంకరుని ఇలా అడిగాడు:

**మండనుడు:** కుతో ముండీ! (ఓ బోడీ! ఎక్కడ నుండి నీ రాక? ఎక్కడి వరకు ముండ నం చేసి కొన్నావు?)

**శంకరుడు:** ఆగళాన్ముండీ! ( కంఠం వఱకే ముండనం చేయించు కొన్నాను. కంఠం వరకే క్షౌరం చేయించుకొనే వాడను)

**మండనుడు** : పన్థాస్తే పృచ్ఛతే మయా. (నీ మార్గము నాచే అడుగబడుచున్నది)

శంకరుడు: కిమాహ పంథా: (నిన్ను గూర్చి మార్గ మేమనెను?)

**మండనుడు** : త్వ న్మాతా ముండే త్యాహ! (ముండ అని చెప్పింది మీ యమ్మ!)

**శంకరుడు** : తథైవహి! (బాగు! బాగు! నీవు మార్గం అడిగి నందుకు మీ అమ్మ ముండ అని నీకు తగినదేచెప్పింది!)

**మండనుడు** : సురా పీతా కిమ్? ( కల్లు త్రాగావా ఏమిటి? కల్లు పచ్చగా ఉంటుందా?)

**శంకరుడు** : నైవ శ్వేతాయత స్మర! (కల్లు పచ్చగా ఉండదు. తెల్లగ ఉంటుంది. మరచితివా! జ్ఞాపకం తెచ్చుకో!)

**మండనుడు** : త్వం తద్వర్ణం జానాసి కిం? (నీకు అలవాటు కనుక దాని వర్ణం బాగా తెలుసు కాబోలు!)

**శంకరుడు** : అహం వర్ణం, భవా న్రసం! (నాకు రంగు తెలిస్తే నీవు రుచి తెలిసిన వాడవు!)

**మండనుడు** : మత్తో జాత: కలం జాశీ విపరీతాని భాషతే! (కలంజ భక్షణంతో విపరీతంగా మాటాడు చుంటివే! నా వలన కుమారుడు కలంజాన్ని తిన్న వాడై విపరీతంగా మాట్లాడుచున్నావు)

**శంకరుడు** : సత్యం బ్రవీతి! పితృవ త్వత్తో జాత: కలంజ భుక్! (నా వలన కలంజం తినువాడు పుట్టినని నిజమే పల్కావు!)

**మండనుడు** : కంథాం సహసి దుర్బుద్ధే! గర్దభే నాపి దుర్వహమ్! శిఖాయజ్ఞోపవీతాభ్యాం కస్తే భారో భవిష్యతి? (దుర్బుద్ధీ! గాడిద మోయలేని బరువును ఎలా మోస్తున్నావు? జుట్టూ జందాలు బరువయ్యాయా?)

**శంకరుడు** : దుర్బుద్ధే! తవ పిత్రాపి దుర్భరామ్ కన్థం వహామి శిఖా యజ్ఞోపవీతాభ్యాం శ్రుతిర్భారో భవిష్యతి! (మీ తండ్రి మోయలేని బరువును మోస్తున్నాను. శిఖాయజ్ఞోప వీతాలు శ్రుతికి బరువు కాని నాకు కాదు. శ్రుతులు చదువ లేదా? విరాగులైన యతులకు అది ధర్మమే. నా ధర్మం గ్రహించే శక్తి నీకు లేకపోయింది!)

**మండనుడు:** వేదవిహితంగా పెళ్ళాడి పెళ్ళాన్ని పోషించలేక ఆమెను విడచి, శిష్యులంటూ ప్రోగు పెట్టుకొని వాళ్ళచేత మూటా ముల్లె మోయిస్తూ త్రిప్పుకొనే నీ బండారం బయటపడిందిలే! ఇదంతా వేషంగాక మరేమిటి?

**శంకరుడు:** బ్రహ్మచారివై గృహాన్ని విడిచి గురువు నాశ్రయించి సకల విద్యలు నేర్చి అందులో ఉన్న రహస్యాన్ని గ్రహించలేక స్త్రీలోలుడైన వానికి బ్రహ్మసాక్షాత్కారం పొందాలంటే ఏం తెలుస్తుంది?

**మండనుడు:** నవమాసాలూ మోసి కని పెంచే తల్లులనే దూషిస్తున్నావు. ఇంత కన్న దారుణముందా?

**శంకరుడు** : ఎంత తెలివి లేనివాడవోయి! నేనేమీ తల్లిని దూషించడం లేదు. ఆడుదాని యోని నుండి బయట పడ్డావా! ఆమె స్తన్యం కుడిచితివా! అలాటి ఆడు దాని కుచాలను పట్టి కులుకుతావా! పుట్టిన స్థానాన్నే కామిస్తావా! నీకు పశువులకు తేడా ఏమిటి?

**మండనుడు:** త్రేతాగ్నులను వదలితే వీరహత్యను పొందు చున్నాడని వేదాలే వచిస్తున్నవి. ఇది నీకు ధర్మమే?

**శంకరుడు:** భవబంధనాలను తెంచే వేదాంత తత్త్వాన్ని తెలిసికోని వాడు ఆత్మహత్య చేసికొన్నట్లే అని వేదంలోనే ఉన్నది. అన్నిటి కన్న మిన్న కదా ఆత్మ హత్య!

**మండనుడు:** తలుపులు బిగిస్తే లోనికి రాకూడదన్న జ్ఞానం ఉండ నక్కఱలేదా? దొంగ వలె దూరావు!

**శంకరుడు** : డేగ ఆహారాన్ని తన్నుకొని దూరంగా పోయి మ్రింగుతుంది. ఆ డేగ వలె యతుల కివ్వ దగ్గ దాన్ని ఇవ్వకుండా చేస్తున్నావు. కర్మాను ష్ఠానం చేయడం లేదా? గృహస్థాశ్రమంలో ఉండి ఎవరికీ కనిపించకుండా అతిథుల్నీ అభ్యాగ తుల్నీ పూజించడం మానుకొన్నావా?

**మండనుడు** : కర్మకాలే న సంభాష్య అహమ్! (పవిత్ర మైన శ్రాద్ధకర్మ సమయంలో ఒక మూరు?నితోసంభాషించ వలసి వచ్చిందే!)

**శంకరుడు:** పండితుడవే! కవివే! విద్య లేని వాని వలె, సామాన్యుని వలె మాటాడుచున్నావు. నీవు అనవలసినది 'కర్మకాలే న సంభాషాహమ్!' యతి భంగంగా మాటలాడే తెలివి కలవాడివి!

**మండనుడు:** యతిభంగానికై వర్తించే వానికి యతిభంగ దోషం రాదులే!

**శంకరుడు** : యతిని అవమానింప వచ్చున్న మాట?

**మండనుడు** : ఈ కలి లోనా సన్న్యాసం? దురాచారాలు, దుష్ట బుద్ధులుచెలరేగుతుంటే బ్రహ్మజ్ఞానమా? పలురకాల రుచుల కోసం కాక యోగివేషా లెందుకు?

**శంకరుడు:** అవునులే! కలికాలంకాక ఇలాంటి దురాచారాలు అగ్ని హోత్రాలు ఎందుకు? విషయ వాంఛలు చంపుకోలేక వేసే వేషాలు కాక?

**మండనుడు** : జడుని వలె అయిపోయావు. అందుకే వేదాలకు వ్యతిరేకంగా పలుకు తున్నావు!

**శంకరుడు:** పాంచభౌతిక శరీరమే జడం. చిదాత్మ కాదు.

**మండనుడు:** దరిద్రుడా! పరమ పవిత్రమైన పురుష జన్మ ఎత్తి జడత్వాన్ని పొంది ?

**శంకరుడు** : యతిని పూజింపని వాడే దరిద్ర చక్రవర్తి!

**మండనుడు:** మాటలు మంచిగా రావా?

**శంకరుడు** : పాపం చేస్తే మాటలు పరుషములవుతాయి.

**మండనుడు** : దొంగవై దొంగలచే ఆశ్రయింప బడ్డావు.

**శంకరుడు:** అరిషడ్వర్గాలచే పీడింపబడ్డవాడే దొంగలచే ఆశ్రయింప బడిన వాడని తెలిసికోలేవా?

**మండనుడు** : నా పిలుపు లేకుండా నా ఇంట్లో ఏల ప్రవేశించావు?

ఆ వాద ప్రతివాదనలు ఇప్పుడప్పుడే ముగిసే లా లేవని ఎంచిన వ్యాసమహర్షి కలుగ జేసికొని మండన మిశ్రునితో ఇలా చెప్పాడు:

"మండనమిశ్రా! తనంతట తానుగా వచ్చిన యతిని ఆదరింపక ఏవేవో అసందర్భపు మాటలు చెబుతావెందుకు? వచ్చిన యతి సామాన్యుడుకాదు. విజ్ఞానఖని. స్వయంగా వచ్చిన అభ్యాగతుడు విష్ణువుతో సమానుడై యుండగా పూజించడం మాని దూషిస్తున్నావు. నీ యింటికి నిజంగానే విష్ణువు వచ్చి యున్నాడు. ఆలస్యం చేయక యతిని ఆనందంతో యథావిధి గా సత్కరించు." వ్యాస మహర్షి ఆజ్ఞతో మండనమిశ్రుడు కోపం చంపుకొని శాంతం వహించాడు.


## శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

## కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# 75ఏళ్ల స్వాతంత్ర్యం పేదలకు ఏమిచ్చింది




**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** :స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్న ఇంతవరకు మనల్ని పరిపాలించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుపేదలకు ఇచ్చింది ఏమీ లేదని, కోటీశ్వరుల ఆస్తులు పెంచడానికే ఈపాలకులా? అని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో జరిగిన జిల్లా మొదటి మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేకపాలనపై పోరాటం కొన సాగించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ధరలు పెరుగుదలతో పేదవాడు పడే ఇబ్బందులు అంతా ఇంతా కాదన్నారు. మోదీ విధానాలు అంబానీలు, అధానీలు వంటి ధనవంతుల సంపాదనలకే తప్ప పేదవాడికోసం కాదన్నారు. మోదీ గిరిజన మహిళకు రాష్ట్రపతి పదవి ఇచ్చి గిరిజనులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకుంటున్నారని, అటువంటి గిరిజన ఏరియాలో కరెంటు, ఆసుపత్రి, రోడ్లు, త్రాగు నీరు, పాటశాలలు తదితర మౌలిక సదుపాయాలు లేని గిరిజనగ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. గిరిజన చట్టాలను అమలు చేయడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాల్లో ఇటీవల జరిగిన సర్వేలో మనదేశం 101 స్థానంలో వుందంటే మనపరిస్థితి పాకిస్తాన్, బంగ్లాదేశ్ కంటే దయనీయంగా వుండడం చూస్తే కేంద్రంలో ఎనిమిదేళ్లబిజెపి పాలన ఎలా ఉందో తెలుస్తుందన్నారు. అభివృద్ధి మాటే లేదన్నారు. నిత్యావసరాలు, గ్యాస్ ధరలు నిత్యం పెరుగుతూ పోతున్నాయన్నారు. 26 ప్రభుత్వ రంగ పరిశ్రమలనునిర్వీర్యం చేశారన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు పరం చేయడమే మోడీ ప్రధాన ధ్యేయమన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి రెండుకోట్ల చొప్పునఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఎనిమిదేళ్లలో 16కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాల్సిన మోడీ కనీసం 16లక్షల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు.రాష్ట్రంలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని, అప్పులపై రాష్ట్రప్రభుత్వం ఆధారపడి నడుస్తున్నదన్నారు. దీనికోసమే ఎల్లపుడూ ఢిల్లీచుట్టూ తిరుగుతూ తెచ్చిన అప్పులో పావలా ప్రజలకు కేటాయించి మిగిలన 75పైసలుతన ఖాతాకు మళ్లిస్తున్నారన్నారు. వారంవారం అప్పులు చేయాల్సిన పరిస్థితికి పరిపాలనా తెచ్చాదన్నారు. విభజనప్పుడు 96 వేలకోట్ల అప్పుంటే ప్రస్తుతం 8 లక్షల.36 వేలకోట్ల అప్పుఉందని, జగన్మోహన్ రెడ్డి గద్దెదిగేనాటికి రాష్ట్రంలో 10లక్షలకోట్లు అప్పుంటుందన్నారు. అప్పుచేస్తే తప్ప జీతాలు , పింఛనులు, సంక్షేమ పథకాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం వుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడా చూసిన, ఎక్కడవింటున్న జగన్ ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి చర్చలే ఉంటున్నాయని చెప్పారు. రాష్ట్రంలో మూడేళ్లలో అభివృద్ధి పూర్తిగా క్షీణించిదన్నారు. ప్రభుత్వ పనితీరుపై ధర్నాలు,రాస్తారోకోలు, నిరసనలు, ఉద్యమాలు చేస్తే పోలీసుల అదుపులోకి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దారుణంగా ఉందన్నారు.

భజన కోసం, తిట్లుకోసమే వైఎస్సార్సీపీ ప్లీనరీ సమావేశాలు నిర్వహణ:గతనెలలో విజయవాడలో నిర్వహించిన వైఎస్సార్సీపీ ప్లినరీ రెండురోజుల సమావేశాలుకేవలం జగన్మోహన్ రెడ్డికి భజనగా మారిందన్నారు. తమఅధినేతను పొగడడం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లను,ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవి5,

ఏబిఎన్ మీడియానుతిట్టడమే పనిగా సాగిందన్నారు. ప్లినరీలో పోలవరం, స్టీల్ ప్లాంట్ వంటిఅంశాల ప్రస్తావనే కాకుండా రైతులగూర్చి, అభివృద్ధి గూర్చి, మౌలిక సదుపాయాలు కల్పనగూర్చి ఎటువంటి చర్చ లేదన్నారు. రెండురోజులు నాయకులకు అన్ని వంటకాలతో కూడిన తిండికోసమే ప్లీనరీ పెట్టారన్నారు.

ఎంపీ మాదవ్ నగ్న వీడియోపై సీఎం ఎందుకు స్పందించరూ.ఢిల్లీ నుండి గల్లీ వరకు సంచలనం సృష్టించిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ఓమహిళతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడిన సంఘటనపై సీఎం జగన్ ఎందుకు స్పందించడం లేదని రామకృష్ణ ప్రశ్నించారు. రెండు తెలుగు రాష్ట్రాల పరువును రోడ్డున పడేసిన ఎంపీ తీరుపై తక్షణమే స్పందించి ఆయనపై ముఖ్య మంత్రి జగన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపనితీరుపై అక్టోబరు నెలలో విజయవాడలో జరగనున్న జాతీయ మహాసభలకు పెద్దఎత్తున తండోపతండాలుగా తరలి రావాలని, విజయవాడ ఎరుపెక్కాలని పిలుపునిచ్చారు. విజయరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యంజిల్లా లో గిరిజన, హరిజన నియోజక వర్గాల్లో ఉండేవారికి ప్రభుత్వం కనీస అవసరాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న గిరిజనులను కూడా నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణచి వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గిరిజనుల అటవీ హక్కుల చట్టంనుకూడా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈప్రాంతంలో ఐదేళ్లుగా ఏనుగులతోరైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. ఈజిల్లాలో గిరిజన, హరిజన సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. మండుటెండలో మహాసభలకు పెద్ద ఎత్తున గిరిజన మహిళలు, యువకుల పెద్ద ఎత్తున రావడమేగాక వారి నృత్యం, సాంప్రదాయ వాయిద్యంపట్ల అభినందించారు. ఈజిల్లామహాసభలు జిల్లా కార్యదర్శి కె మన్మధరావు అధ్యక్షతన జరగాయి. ముందుగా పాతబస్ స్టాండు నుండి ర్యాలీగా లయన్స్ క్లబ్ వరకు అంతా నినాదాలు చేస్తూ తరలివచ్చారు. సమావేశ స్థలం వద్ద ముందుగా జెండాను ఆవిష్కరించారు.అక్కడే ఏర్పాటు చేసిన స్తూపంవద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు, జిల్లాసహాయ కార్యదర్శి టి. జీవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. రామచంద్రరావు, బుడితి అప్పల నాయుడు, గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులుమండంగి సింగన్న దొర, ఈవినాయుడు, కె.లింగ రాజు, సింహాద్రి దుర్గారావు, ఎఐఎస్ఎఫ్ నాయకులు నాగభూ షణరావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపినాయుడు, బిటి నాయుడు, ఉపాధ్యక్షులు సింహాద్రి కిరణ్ కుమార్,అమరులైన కోరన్నమం గన్న కుటుంబసభ్యులు, ఏడు నియోజక వర్గాలనుంచి పెద్ద ఎత్తున సీపీఐ కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు. ర్యాలీలో రామకృష్ణ జెల్లీ విల్సన్ లు తుడుమడప్పులు కొట్టి గిరిజనులను ఉత్సాహ పరిచారు. ఎటువంటి అవాంచీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ఎస్ ఐ ఫ్రకృద్దీన్ అధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

# పాలక పార్టీలపై కాంగ్రెస్ ఆందోళన



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు శుక్రవారం అరకు వ్యాలీ నియోజకవర్గ మండల కేంద్రంలో అరకు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చట్టారి సాయిబాబా ఆధ్వర్యంలో బిజెపి పార్టీ వైసిపి పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిత్యం రోజురోజుకు సామాన్య ప్రజలకు ఆకలి కేకలు వేసే విధంగా అన్ని నిత్యవసర సరుకులు ధరలు పప్పు ఉప్పు పెట్రోల్ డీజిల్ ధరలు అదేవిధంగా జిఎస్టి సామాన్య ప్రజలకు దోచుకోవడం బిజెపి పార్టీకి పరిపాటిగా మారిందని. కేంద్రంలో మోడీ ప్రభుత్వము సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు నిరుద్యోగాలకు ఇస్తానన్న మాట పచ్చి అబ్బదం ఒక్క నిరుద్యోగుడికి ఒక ఉద్యోగం ఇవ్వాలని పరిస్థితిలోబిజెపి పార్టీ ఉంది రాష్ట్రంలో కల్లబొల్లి మాటలుచెప్పిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ తీయాలేని పరిస్థితిలో. ఉంది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎవరిని న్యాయం చేసే పరిస్థితిలో.లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. సామాన్యులకు దోచుకు తింటుంది కాంగ్రెస్ పార్టీ దీన్ని త్రీవంగా ఖండిస్తుంది పెరిగిన నిత్యవసరసరకులు ధరలు తగ్గించాలని. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అరకులోయ నాలుగు రోడ్ల జంక్షన్లో నిరసన కార్యక్రమంతో పాటు ర్యాలీ చేసి బిజెపి డౌన్ డౌన్ అంటూ వ్యతిరేక నినాదాలు చేసి ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడానికి ముందు ఉంది అని కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేకపోవడం వలన గిరిజన హక్కులు చట్టాలు తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజులో భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే గిరిజనులకు సామాన్యులకు సమాన నియం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయి మోహన్ రావు పంచాడి కృష్ణ గొల్లూరి దయానిధి పూజారి రామారావు. కోర్ర కోమటి. డుంబ్రిగూడ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కిలో జగనాదం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సిదరి రాధ లక్ష్మి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబేటి నాగేశ్వరరావు కొర్ర పోతురాజు జంపరంగి వెంకట్ బాబు బాక సులోచన. కోర్ర రఘురాం మజ్జిఅద్దు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలల పట్ల ఆదరణ చూపాలి



**విజయనగరం:** అనాద బాలల పట్ల ప్రతీఒక్కరూ ఆదరణ చూపాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. అనాద పిల్లలను ఎక్కడైనా గమనిస్తే, వారిని బాల సదన్ లలో చేర్చాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. బొబ్బిలి లోని బాల సదన్‌కు జిల్లా పరిషత్ నిధులతో 36 పరుపులు, దిండ్లను అందించారు. వీటిని తీసుకువెళ్తున్న వాహనాన్ని జెడ్‌పి కార్యాలయం వద్ద శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి జెడ్‌పిటిసి సభ్యురాలు, మహిళా శిశు సంక్షేమ స్థాయి సంఘ ఛైర్మన్ సంకిలి శాంతకుమారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హృదయం నిండుగా మువ్వన్నెల జెండా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు ఐదు వందల అడుగుల పొడవైన జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 1500 మంది విద్యార్థులు ఉత్సాహంగా జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రిన్సిపాల్ కార్యాలయం, ఈసిఈ విభాగం, మెకానికల్, సివిల్, ఆర్కి టెక్చర్ విభాగాల మీదుగా ఏయూ ప్రధాన పరిపాలనా కార్యా లయం వరకు సాగింది. దారిపొడవునా విద్యార్థులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. హర్ ఘర్ తిరంగా సెలబ్రేషన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఏయూ పరిపాలనా భవనం వద్ద విద్యార్థులను ఉద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రసంగించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాలను ఏయూలో ఘనంగా నిర్వహిస్తూ విభిన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

స్వాతంత్ర్యానికి ముందే ప్రారంభమైన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఘనమైన చరిత్రను కలిగి ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏయూ ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు పాలుపంచుకోవడం జరిగిందన్నారు. స్వేచ్ఛతో పాటు బాధ్యతను సైతం యువత తెలుసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, డీన్‌లు ఆచార్య ఎన్.విజయ్ మోహన్, టి.షారోన్ రాజు, ఎస్.ఎం యుగంధర్, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ పల్లవి, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, కల్నల్ దాస్,మిస్ సౌత్ ఇండియాగా ఎంపికైన ఏయూ విద్యార్థిని ఛరిష్మా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఏయూ క్రీడా విభాగం, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి చీర, సారె అందిస్తున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం.. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం(వరలక్ష్మీ వ్రతం) సందర్భంగా విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతంని పురస్కరించుకుని తెల్లవారుజామునే అమ్మవారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి ఆరాధన గావించారు.. అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది భక్తులందరికీ దర్శన భాగ్యం కల్పించారు.. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు..

ఆలయ ఈవో శిరీష ఆధ్వర్యంలో ఏఇఓ రాంబాబు భక్తులకు విశేష ఏర్పాట్లు చేశారు

**బంగారు చీరలో కన్యకా పరమేశ్వరి దర్శనం**

వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని పాతనగరం లో కొలువై ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బంగారు చీరతో అందంగా అలంకరించారు.. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.. బంగారు చీరలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పరవశం చెందారు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన గంట్ల**

వరలక్ష్మీ వ్రతం.. శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.. కనక మహాలక్ష్మి ఆలయంలో పంచామృత అభిషేక సేవలో పాల్గొన్నారు.. కన్యకా పరమేశ్వరిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు గావించారు.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో

ప్రశాంతమైన నివాసం.





తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 40 లక్షల రూపాయలకే (రెండుగదుల రిసార్ట్) ప్రతి రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు).

పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

రిసార్ట్ అద్దెకు ఇచ్చి లభించు అద్దెలో సగభాగం ఏరోజుకారోజు లభించే సౌకర్యంతో బాటు ఈ విధమైన ఒప్పందంలో రిసార్ట్ కొనుగోలుదారుకు ఏటా 15 రోజుల ఉచిత వసతి సౌకర్యం కూడా లభిస్తుంది. ఏడాది పొడవునా విద్యుత్, పారిశుద్ధ్యం వంటి నిర్వహణ ఖర్చులు రిసార్ట్ యాజమాన్యం భరిస్తుంది.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

9393949345 లేదా 8247526179

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

సింగిల్ బెడ్‌రూమ్ : రూ. 30లక్షలు

డబుల్ బెడ్‌రూమ్ : రూ. 40లక్షలు

మార్కెటింగ్ ఏజెంట్లకు ఆహ్వానం

9393949345


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.